జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 4 సంచిక 89 | హైదరాబాద్, జనవరి 17 ఆదివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00


# కన్నీళ్ళు పెట్టుకున్న మోదీ

**కరోనా మహమ్మారి ఎన్నో చేదు జ్ఞాపకాలను మిగిల్చింది. ఎంతో మంది తల్లుల కడుపుకోతకు కారణమైంది**

**కరోనాను తరిమికొట్టేందుకు లక్షల మంది వైద్య సిబ్బంది, ఫ్రంట్‌లైన్ వర్కర్లు నిర్విరామంగా పనిచేశారు**

**వ్యాక్సిన్‌పై వదంతులు నమ్మొద్దని దేశ ప్రజలకు పిలుపు**



దిల్లీ,జనవరి 16, ప్రజాపాలన : 'కరోనా మహమ్మారి ఎన్నో చేదు జ్ఞాపకాలను మిగిల్చింది. ఎంతో మంది తల్లుల కడుపుకోతకు కారణమైంది' అని టీకా పంపిణీ ప్రారంభం సందర్భంగా ప్రధాని మోదీ కన్నీటిపర్యంతమయ్యారు. ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సిన్ ప్రక్రియను మోదీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కరోనా పోరులో గతేడాది ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన భావోద్వేగానికి గురయ్యారు.'దేశం నుంచి కరోనాను తరిమికొట్టేందుకు లక్షల మంది వైద్య సిబ్బంది, ఫ్రంట్‌లైన్ వర్కర్లు నిర్విరామంగా పనిచేశారు. ఈ క్రమంలో వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విధుల కోసమని వెళ్లిన సిబ్బందిలో కొంతమంది ఇంటికి తిరిగి రాలేదు' అని చెబుతూ ప్రధాని కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ వ్యాధి ఎన్నో చేదు జ్ఞాపకాలను మిగిల్చిందని, కరోనా కారణంగా ఎంతోమంది తల్లులు తమ పిల్లలకు దూరంగా ఉండాల్సి వచ్చిందన్నారు. ఆసుపత్రుల్లో చేరిన వృద్ధులను వారి కుటుంబసభ్యులు కలుసుకోలేకపోయారని తెలిపారు. కరోనాతో ప్రాణాలు కోల్పోయినవారికి సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు కూడా చేయలేని దుస్థితి ఏర్పడిందన్నారు.

**కష్టమైనా లాక్‌డౌన్ తప్పలేదు..**

'దేశంలో కరోనా వ్యాప్తి పెరుగుతుం డటంతో కఠిన చర్యలకు ఉపక్రమించాల్సి వచ్చింది. లాక్‌డౌన్ విధించి ప్రజలనుఇళ్లకే పరిమితం చేయడం అంత సాధ్యమైన పనికాదు. మిగతా 2లో..



## పేషెంట్ జీరో'ను ఎప్పటికీ కనుక్కోలేము..!

**ప్రపంచ ఆరోగ్య సంస్థ**

జెనీవా,జనవరి 16, ప్రజాపాలన : ప్రపంచాన్ని సంక్షోభంలోకి నెట్టిన కరోనా వైరస్ మహమ్మారి మూలాల శోధన ప్రారంభమైంది. ఇందుకోసం ప్రపంచ ఆరోగ్యసంస్థ నేతృత్వంలోని నిపుణుల బృందం వుహాన్‌కు చేరుకుంది. ఈ నేపథ్యంలోనే, కరోనా వైరస్ సోకిన తొలి వ్యక్తి 'పేషెంట్ జీరో'ను కనుక్కోవడం అసాధ్యమేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. పేషెంట్ జీరోను ప్రపంచం ఎన్నటికీ కనుక్కోకపోవచ్చని డబ్ల్యూహెచ్‌ఓ వ్యాధుల విభాగం సాంకేతికాధిపతి మారయా వ్యాన్ కోర్కోవ్ అభిప్రాయపడ్డారు. కరోనా వైరస్ మూలాలను శోధించడం కోసం పది మందితో కూడిన నిపుణుల బృందం వుహాన్‌లో అడుగుపెట్టిన సమయంలోనే డబ్ల్యూహెచ్‌ఓ ఈ విధంగా స్పందించడం గమనార్హం. అయితే, సుదీర్ఘ కాలం తర్వాత అక్కడికి చేరుకోవడంపైనా అంతర్జాతీయంగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దర్యాప్తునకు చైనా తొలినుంచి అడ్డుపడుతున్న విషయం తెలిసిందే.ఇక ప్రపంచవ్యాప్తంగా కొత్తరకం కరోనా వైరస్‌లు బయటపడుతోన్న నేపథ్యంలో డబ్ల్యూహెచ్‌ఓ ప్రపంచ దేశాలను అప్రమత్తం చేసింది. వీటిని ఎదుర్కొనేందుకు కరోనా వైరస్ సీక్వెన్సింగ్‌ను చేపట్టాలని అన్ని దేశాలకు పిలుపునిచ్చింది. అయితే, జెనెటిక్ కోడ్ సీక్వెన్సింగ్ విశ్లేషించడం మిగతా 2లో..

# ప్రాజెక్టుల డీపీఆర్‌లు సమర్పించండి

**తెలుగు రాష్ట్రాల సీఎంలకు షెకావత్ లేఖ**



దిల్లీ,జనవరి 16, ప్రజాపాలన : తెలుగు రాష్ట్రాల్లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల డీపీఆర్‌లు వెంటనే సమర్పించాలని కేంద్ర జల్‌శక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరారు. ఈ మేరకు శనివారం ఖ్యమంత్రులిద్దిరికీ షెకావత్ లేఖ రాశారు. గత ఏడాది అక్టోబరు 6న జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమల్లో భాగంగా డీపీఆర్‌లు అందివ్వాలని లేఖలో పేర్కొన్నారు. కృష్ణా, గోదావరి నదులపై నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు పరస్పరం కేంద్రానికి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇరు రాష్ట్రాల ఫిర్యాదులపై కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ స్పందిస్తూ డీపీఆర్‌లు సమర్పించాల్సిందిగా కోరింది.తెలంగాణ, ఏపీ చేపట్టిన కొత్త ప్రాజెక్టులకు అనుమతి తప్పనిసరి అని కేంద్ర మంత్రి షెకావత్ తెలిపారు. కృష్ణాపై 8, గోదావరిపై 7 ప్రాజెక్టుల డీపీఆర్‌లు తెలంగాణ ఇవ్వాలన్నారు. డీపీఆర్‌లు సహా అన్ని రకాల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అయితే ఇప్పటివరకు తెలంగాణ నుంచి ఒక్క డీపీఆర్ కూడా రాలేదని వెల్లడించారు. రాయలసీమ ఎత్తిపోతలపై నిబంధనల మేరకు డీపీఆర్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సూచించారు. పట్టిసీమ 3వ దశ డీపీఆర్ ఇవ్వాలని గోదావరి బోర్డును కోరారు. పురుషోత్తమపురం మినహా దేనికీ డీపీఆర్ ఇవ్వలేదన్నారు. కృష్ణాపై 15, గోదావరిపై 4 కొత్త ప్రాజెక్టులను ఏపీ ప్రభుత్వం చేపట్టిందని.. ఈ ప్రాజెక్టుల డీపీఆర్‌లు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అపెక్స్ కౌన్సిల్ నిర్ణయం మేరకు ఇరు రాష్ట్రాలు నడుచుకోవాలని కోరారు. డీపీఆర్‌లు, ఇతర వివరాలు ఇస్తేనే సమస్య పరిష్కారమువుతుందన్నారు. డీపీఆర్‌లు వెంటనే ఇచ్చేలా చూడాలని ఇరు రాష్ట్రాల సీఎంలకు వేర్వేరుగా లేఖలు రాశారు.

## తెలంగాణ లో వ్యాక్సినేషన్ విజయవంతం

**రాష్ట్ర ప్రజారోగ్య శాఖ సంచాలకులు డా.శ్రీనివాస్**



హైదరాబాద్,జనవరి 16, ప్రజాపాలన : రాష్ట్రంలో తొలి రోజు చేపట్టిన కరోనా వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతమైందని రాష్ట్ర ప్రజారోగ్య శాఖ సంచాలకులు డా.శ్రీనివాస్ తెలిపారు. టీకా తీసుకున్న ఆరోగ్య కార్యకర్తలు వ్యాక్సిన్ సురక్షితమేనని రుజువు చేశారని పేర్కొన్నారు. శనివారం కోఠిలోని ఆ శాఖ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తొలి రోజు రాష్ట్ర వ్యాప్తంగా 140 కేంద్రాల్లో 3,530 మందికి మిగతా 2లో..

# ప్రపంచమంతా మనవైపే...

**వ్యాక్సిన్ పంపిణీ పై భారత్ వైపు చూస్తున్న ప్రపంచ దేశాలు**

**సవాళ్ల నడుమ ముందుకెళ్తోన్న భారత్**

**వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసినా పంపిణీ లో ధనిక దేశాలు విఫలం..!**





**(మంచిర్యాల జిల్లా ప్రతినిధి)**

కరోనా వైరస్ విజృంభణతో అల్లాడిపోతున్న ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్ అందుబాటులోకి రావడంహొకాస్త ఊరట కలిగిస్తోంది. అయితే, ఇప్పటికే వ్యాక్సినేషన్ ప్రారంభించిన కొన్నిదేశాలు మాత్రంహొతీవ్ర ఒడుదొడుకులను ఎదుర్కొంటున్నాయి. ఈ సమయంలో ప్రపంచంలోని అతిపెద్ద దేశాల్లో ఒకటైన భారత్, కరోనా మహమ్మారిని ఎదుర్కొనే వ్యాక్సిన్ పంపిణీ భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కోట్ల మందికి టీకా అందిం చేందుకు సన్నద్ధమైనహొభారత్, ఇందుకోసం ముందుగానే చేసిన ఏర్పాట్లు, ప్రణాళికలు ప్రపంచ దేశాలకు కొన్ని పాఠాలు నేర్పిస్తుందని అంతర్జాతీయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మిగతా 2లో..

# వాక్సిన్ డోసులు మరిన్ని ఇవ్వాలి:ఈటల



హైదరాబాద్,జనవరి 16, ప్రజాపాలన :తెలంగాణకు వాక్సిన్ డోసులు మరిన్ని ఇవ్వాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ కేంద్ర మంత్రి హర్షవర్ధన్ కు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 140 సెంటర్స్ ఏర్పాటు చేశాం. 90 శాతం టార్గెట్ చేరుకున్నాం. అన్ని సెంటర్స్ లో సాఫ్ట్ వేర్ పనిచేయడం లేదు. సాఫ్ట్వేర్ లో చాలా సమస్యలు ఉన్నాయి. ఇంకా సరళతరం చేయాలని కోరారు.శనివారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో కేంద్ర మంత్రి హర్షవర్ధన్ మాటాడారు. మిగతా 2లో..

# టీకా రాజధానిగా హైదరాబాద్:కేటీఆర్

హైదరాబాద్,జనవరి 16, ప్రజాపాలన :తిలక్‌నగర్ యూపీహెచ్‌సీలో కరోనా వ్యాక్సినేషన్‌ను ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 140 కేంద్రాల్లో కరోనా వ్యాక్సినేషన్ ప్రారంభమైందని తెలిపారు. తొలుత ఫ్రంట్ లైన్ వారియర్స్‌కే టీకా ఇస్తున్నారు. ప్రధాని మోదీ సూచన మేరకు ప్రజాప్రతినిధులు ప్రస్తుతం టీకా తీసుకోవడం లేదన్నారు. ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులు టీకా తీసుకుంటారు. కొవాగ్జిన్ టీకా హైదరాబాద్‌లో తయారు కావడం గర్వకారణంగా ఉందన్నారు. సురక్షితమైన టీకాలను హైదరాబాద్ నగరం ప్రపంచానికి అందిస్తుందని తెలిపారు. ప్రపంచంలో వినియోగించే ప్రతి మూడు వ్యాక్సిన్‌లలో ఒక వ్యాక్సిన్ హైదరాబాద్ నుంచి ఉత్పత్తి అయిందే ఉంటుందని పేర్కొన్నారు. టీకాల ఉత్పత్తిలో ప్రపంచానికి టీకా రాజధానిగా హైదరాబాద్ మారిందన్నారు. టీకాతో కరోనా మహమ్మారి



నుంచి ప్రజలంతా బయటపడుతారని ఆశిస్తున్నానని చెప్పారు. టీకా విషయంలో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రాధాన్యత క్రమంలో అందరికీ టీకాలు వేస్తారని కేటీఆర్ స్పష్టం చేశారు.






## పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి:జిల్లా ఎస్పీ ఎం నారాయణ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 16 ( ప్రజాపాలన ) : పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని ఎస్ పి ఎం నారాయణ అధికారులకు సూచించారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో తాండూర్ సబ్ డివిజన్, కొడంగల్ సర్కిల్, వికారాబాద్ సబ్ డివిజన్, పరిగి సర్కిల్ పోలీస్ అధికారులతో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ కేసుల విషయంలో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. కేసులను త్వరగా పూర్తి చేసి చార్జిషీట్ వేయాలని అధికారులు తమ దగ్గర ఉన్న పెండింగ్ కేసులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. వర్టికల్లపై ప్రతి అధికారి దృష్టి సారించాలని తెలిపారు. తమ వర్టికల్ పోలీస్ అధికారులకు ట్రైమింగ్ ఏర్పాటు చేసి వర్టికల్ల పట్ల పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. కేసుల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైనా విషయం అర్థం కాకపోయినా వెంటనే సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవాలని వివరించారు. పోలీస్ స్టేషన్లలో ఉన్న కోర్టు ప్రాపర్టీలను కోర్టు పోలీసులకు అప్పగించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్లలో సోషల్ మీడియా టీమ్లను ఏర్పాటు చేసి అందరూ అధికారులు చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్ పి ఎం ఏ రషీద్, వికారాబాద్ డీఎస్పీ సంజీవరావు, పరిగి డిఎస్పీ శ్రీనివాస్, తాండూర్ డిఎస్ పి లక్ష్మీనారాయణ, జిల్లా ఇన్స్పెక్టర్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ లు ఎస్సైలు పాల్గొన్నారు.

## సొమ్ము బీజేపీది, సోకు టిఆర్ఎస్ దా..?

### ధ్వజమెత్తిన బీజేపీ లీడర్స్




వికారాబాద్ జిల్లా(ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఫ్రీగ వ్యాక్సిన్ పంపిణీ చేస్తుంటే కనీసం ఫ్లెక్సీ పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోను పెట్టకపోవడం కరెక్ట్ కాదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకుడు, బోనగిరి సతీష్ బాబు ఫైర్ అయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో కోవిడ్-19 వ్యాక్సినేషన్ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ పై ప్రధానమంత్రి ఫోటో లేకపోవడంతో కలెక్టర్ రాహుల్ రాజ్%ఱ% దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఉచితంగా ఇంకా పంపిణీ చేస్తుంటే దేశ ప్రధానమంత్రి ఫోటో పెట్టకుండా కెసిఆర్ ఫోటో పెట్టడం సిగ్గుచేటన్నారు. సొమ్ము బీజేపీది, అయితే సోకు టిఆర్ఎస్ ది అయితుందని కామెంట్స్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు

### జిల్లా బిజెపి అధ్యక్షుడు తొడిగల సదానంద్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 16 ( ప్రజాపాలన ) : బిజెపి బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా బిజెపి అధ్యక్షుడు తొడిగల సదానంద్ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని చిగుళ్ళపల్లి గ్రౌండులో మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ సమక్షంలో కమలం గూటికి చేరనున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ..ఈ నెల 18న భారతీయ జనతా పార్టీలో మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ కమలం కండువా కప్పుకోనున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో వికారాబాద్ పట్టణంలో భారీగా ఫ్లెక్సీలు, హోర్డింగ్ లతో ఏర్పాట్లు చేస్తున్నారు. బిజెపి బహిరంగ సభను సక్సెస్ చేయడానికి ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని అన్నారు. చంద్రశేఖర్ తో పాటు చాలామంది సర్పంచ్ లు, ఎంపీటీసీలు కూడా బీజేపీ తీర్థం పుచ్చుకోనున్నట్లు విశ్వసనీయ సమాచారం. వికారాబాద్ లో బిజెపి బహిరంగ సభకు రాష్ట్ర నేతలతో పాటు జాతీయ నేతలు కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికి మాజీ మంత్రి ఏ.చంద్రశేఖర్ బిజెపిలో చేరడం జిల్లాలో, రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారింది.

## కన్నీళ్ళు పెట్టుకున్న మోదీ

(మొదటి పేజీ తరువాయి)

కానీ ఆ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. అయితే ప్రజల సహకారం వల్లే కరోనా వ్యాప్తిని అరికట్టగలిగాం. మహమ్మారిని ఎదుర్కొనే సమయంలో ప్రజలంతా కలిసికట్టుగా ఉన్నారు' అని మోదీ కొనియాడారు.

**జాగ్రత్తలు మరవొద్దు**

వ్యాక్సిన్లు వచ్చినా జాగ్రత్తలు మరవొద్దని ప్రధాని మోదీ సూచించారు. టీకా తీసుకున్నా మాస్కులు ధరించడం, భౌతికదూరం పాటించాలన్నారు. 'ఈ సమయంలో మన కొత్త మంత్రం ఇదే.. దవాయి భీ.. కదయి భీ(మందులతో పాటు జాగ్రత్తలు కూడా)' అని మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు.

**రెండు టీకాలు అందుబాటులోకి**

'శాస్త్రవేత్తల కృషితో దేశంలో రెండు టీకాలు అందుబాటులోకి వచ్చాయి. విదేశీ టీకాలతో పోలిస్తే అత్యంత తక్కువ ధరకే ఈ టీకాలు లభిస్తున్నాయి. అంతేగాక, సాధారణ ఉష్ణోగ్రతల్లోనూ వీటిని భద్రపరిచే వీలుంది' అని మోదీ చెప్పుకొచ్చారు. వ్యాక్సిన్పై వదంతులు నమ్మొద్దని దేశ ప్రజలను కోరారు.

# దేశంలోనే కరోనా కట్టడిలో తెలంగాణ రాష్ట్రం ముందుంది

### విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 16 ( ప్రజాపాలన ) : ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తీసుకున్న చర్యలతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే కరోనా కట్టడిలో ముందుందని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. కోవిడ్-19 వాక్సినేషన్ లో భాగంగా శనివారం నాడు మంత్రి సబితా ఇంద్రారెడ్డి వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రులలో వాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రపంచ మానవాళిని వేధించిన కరోనాకు చరమగీతం పాడేలా ఈ వాక్సిన్ దోహదపడుతుందనే ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో ప్రజల ప్రాణాలు కాపాడే దిశలో ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న చర్యలు, వైద్య శాఖకు ఇచ్చిన తోడ్పాటుతో చాలా వరకు ఇతర రాష్ట్రాల కన్నా కట్టడి చేయగలిగాము అని అన్నారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా 139 కేంద్రాల్లో టీకా పంపిణీ చేయడం జరుగుతుందని తొలి దశలో 3.15 లక్షల మంది ఫ్రంట్ లైన్ వారియర్స్ కు టీకాలు వేయనున్నట్లు మంత్రి తెలిపారు. కేంద్ర ఆరోగ్యశాఖ పరిధిలోని డీ.సీ.జీ.ఐ ఆమోదం పొందిన వ్యాక్సిన్ మాత్రమే అందించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. కరోనా కాలంలోనే ధైర్యంగా ఉండి, ప్రజల ప్రాణాలను కాపాడటానికి తమ ప్రాణాలను ఫణంగా పెట్టిన ఫ్రంట్ లైన్ వారియర్స్ కే మొదటి ప్రాధాన్యతగా టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ రోజు మొదటి డోసు వేసుకున్న వారికి,20 రోజుల తరువాత రెండో డోసు వేయటం జరుగుతుంది. ఈ రోజు వాక్సిన్ ప్రక్రియ సజావుగా సాగిందని,సెంటర్ ల వద్ద అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఎలాంటి ఇబ్బంది వచ్చినా వైద్యులు అందుబాటులో ఉంటారని మంత్రి అన్నారు. వికారాబాద్ జిల్లాలో మూడు సెంటర్ లలో 90 మందికి శనివారం నాడు వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. 18 వ తేదీ నుండి 28 సెంటర్లలో 5395 మందికి మొదటి విడత వ్యాక్సిన్ వేయనున్నట్లు తెలిపారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని, కరోనా పూర్తిగా తొలగిపోవాలి అని ప్రార్థిస్తున్నట్లు మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ప్రధాన మంత్రి దేశవ్యాప్తంగా ఈ రోజు వాక్సినేషన్ ను ప్రారంభించారని,ఈ వాక్సిన్ కరోనా నుండి అందరిని కాపాడాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల వాక్సిన్ వేయించుకున్న ఆరోగ్య,అంగన్వాడి కార్యకర్తలతో మాట్లాడారు. మంత్రి వెంట జడ్పీ చైర్ పర్సన్ సునీత రెడ్డి, పరిగి, చేవెళ్ళ ఎమ్మెల్యేలు మహేష్ రెడ్డి, కాలే యాదయ్య, కలెక్టర్ పౌసుమి బసు, జిల్లా వైద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచమంతా మనవైపే...

(మొదటి పేజీ తరువాయి)

భారత్ కన్నా ముందే చాలా దేశాలు వ్యాక్సిన్ పంపిణీని చేపట్టాయి. అమెరికా వంటి ధనిక దేశాలు భారీస్థాయిలో టీకాలను నిల్వ చేసుకున్నాయి. కానీ, ఊహించని పరిణామాలు, ప్రజల విముఖత, రవాణా సమస్యల కారణంగా పంపిణీలో మాత్రం వెనకబడ్డాయి. అలాంటి ఇబ్బందులు ముందుగానే పసిగట్టిన భారత్, పటిష్ట ప్రణాళికతో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్నిహొచేపట్టింది. ముందుగా వ్యాక్సిన్ ఎవరికి, ఎంత మందికి ఇవ్వాలనే అంశాలపై స్పష్టమైన ప్రణాళికను రూపొందించింది. ఇప్పటివరకు టీకా పంపిణీ ప్రారంభించిన ఏ దేశం కూడా భారత్ మాదిరిగా ఇలాంటి ప్రణాళికతో ముందు కెళ్లలేదని వాషింగ్టన్కు చెందిన సెంటర్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్కు చెందిన నిపుణులు వెల్లడించారు.

ప్రజలను మానసికంగా సిద్ధం చేయడంలో విఫలమైన పలుదేశాలు ..!

కరోనా వ్యాక్సిన్ను అభివృద్ధి చేసిన తొలి దేశంగా నిలిచినట్లు రష్యా గతంలో ప్రకటించుకుంది. అంతేకాకుండా అత్యవసర వినియోగం కింద టీకా పంపిణీని చేపడుతోంది. అయితే, ప్రజల నుంచి ఆశించినంత స్పందనను పొందడంలో మాత్రం విఫలమయ్యింది. ఇప్పటివరకు అక్కడ కేవలం 15లక్షల మందికి మాత్రమే టీకాలు ఇచ్చినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. వైరస్ తీవ్రత అధికంగా ఉన్న 27 దేశాల ఈయూలోనూ వ్యాక్సినేషన్ ప్రారంభమైంది. అయితే, అక్కడి టీకా పంపిణీ కాస్త మందకొడిగానే కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఫ్రాన్స్, స్పెయిన్, జర్మనీ వంటి దేశాల్లో టీకా తీసుకునేందుకు ప్రజలు అంతగా ఆసక్తి కనబరచడం లేదని నివేదికలు చెబుతున్నాయి. ముఖ్యంగా వ్యాక్సిన్ సరఫరాలో ఆలస్యం, ఏర్పాట్లతో పాటు ప్రజలను ముందస్తుగా మానసికంగా సిద్ధం చేయడంలో పలుదేశాలు విఫలమవుతున్నట్లు అంతర్జాతీయ వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ముందస్తు ప్రణాళికతో శ్రీకారం..

ధనిక దేశాల్లో టీకా పంపిణీ ఇలా ఉన్న నేపథ్యంలో..హొటీకా పంపిణీ కోసం భారత్ మాత్రం భారీ ఏర్పాట్లే చేసిందని చెప్పవచ్చు. తొలుత దేశవ్యాప్తంగా 3006 కేంద్రాల్లో వ్యాక్సిన్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసింది. తర్వాత వీటి సంఖ్యను పెంచుకోవాలని రాష్ట్రాలకు సూచించింది. ఆయా కేంద్రాలకు వ్యాక్సిన్ను ఎప్పటికప్పుడు సరఫరా చేసేందుకు దేశవ్యాప్తంగా 12 వ్యాక్సిన్ ప్రధాన కేంద్రాలను ఏర్పాటు చేసింది. అక్కడ రిఫ్రిజిరేషన్ సౌకర్యాలను కూడా ఏర్పాటు చేసింది. ఉత్పత్తి కేంద్రాల నుంచి నేరుగా విమానాల్లో ఈ ప్రధాన కేంద్రాలకు తరలించి, అక్కడ నుంచి అన్ని రాష్ట్రాలు, జిల్లా కేంద్రాలకు సరఫరా చేయనుంది. ఈ పనితీరును పరీక్షించేందుకు ఇప్పటికే రెండు సార్లు దేశవ్యాప్తంగా వ్యాక్సిన్ డ్రైరన్ చేపట్టింది. వాటిలో ఎదురైన లోటుపాట్లను సరిదిద్దుకుంది. హొవీటితోపాటు ప్రత్యేకంగా రూపొందించిన కో-విన్ యాప్ ద్వారా రిజిస్టర్ చేసుకొనే సౌలభ్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చే ఏర్పాట్లు చేసింది. ఇలా ముందస్తు ప్రణాళికతో భారీ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

వ్యాక్సిన్లు సురక్షితమైనవే విశ్వాసమే భారత్ కు కలిసివచ్చింది

వ్యాక్సిన్లు సురక్షితమైనవే విశ్వాసం ఇక్కడి ప్రజల్లో ఉండడం కూడా భారత్కు కలిసివచ్చిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే పోలియో టీకా వంటి కార్యక్రమాలను భారత్ సమర్థవంతంగా నిర్వహించడం కూడా వ్యాక్సిన్ పంపిణీ సులభతరం కావడానికి అనుకూలమైన అంశాలని చెబుతున్నారు. అంతేకాకుండా స్వదేశంలోనే వ్యాక్సిన్ తయారీ కావడంతోపాటు అవి సురక్షితమేనని ప్రభుత్వం ప్రకటించడంతో వ్యాక్సిన్ పంపిణీ సజావుగానే సాగుతుందనే నమ్మకం ఉందని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణ లో వ్యాక్సినేషన్ విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

టీకా అందించినట్లు చెప్పారు. ఈ ప్రక్రియ కోసం రెండు నెలలుగా వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఎంతో శ్రమించారని అన్నారు. కరోనాపై పోరాటంలో సీఎం కేసీఆర్ ముందుండి నడిపించారని కొనియాడారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, కొవిడ్ వ్యాక్సిన్ సరఫరా చేసిన కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.వ్యాక్సినేషన్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తలేదని ఆయన పేర్కొన్నారు. మూడున్నర వేల మందికి టీకా వేయిస్తే కేవలం 20 మందిలో మాత్రమే మైనర్ రియాక్షన్లు వచ్చాయన్నారు. టీకా తీసుకున్న చోట ఎర్రగా మారడం, దద్దుర్లు రావడం లాంటివి జరిగాయని.. అలాంటివాటిపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా వ్యాక్సిన్ తీసుకున్నవారి ఆరోగ్యాన్ని కొన్ని రోజులు పర్యవేక్షిస్తామని ,టీకా తీసుకున్న 42 రోజుల తర్వాతే యాంటీబాడీస్ వృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. మొదటి డోస్ తీసుకున్న కేంద్రంలోనే రెండో డోస్ తీసుకోవాలని.. వ్యాక్సిన్ తీసుకున్న వారు కూడా కొవిడ్ నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో త్వరలోనే కొవిడ్ వ్యాక్సిన్ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. మున్ముందు ప్రతి కేంద్రంలో వంద మందికి టీకా ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. 104కు ఫోన్ చేసి వ్యాక్సిన్పై ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.

## వాక్సిన్ డోసులు మరిన్ని ఇవ్వాలి:ఈటల

(మొదటి పేజీ తరువాయి)

అందులో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ లో కేంద్ర మంత్రి హర్షవర్ధన్ మంత్రి ఈటల తో మాట్లాడారు. తెలంగాణలో వాక్సినేషన్ విజయవంతంగా జరిగిందని ఈటల రాజేందర్ వివరించారు. అయితే చాలా చోట్ల సాఫ్ట్ వేర్ పనిచేయక పోవడం వల్ల కొంత ఇబ్బంది కలిగిందని తెలిపారు.కేంద్ర మంత్రి హర్షవర్ధన్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కరోనా వారియర్స్ కి వాక్సిన్ అందిస్తున్నాము. ముందుగా హెల్త్ వర్కర్స్ కి ఇవ్వాలని ప్రధానమంత్రి నిర్ణయించారు. ఈ వాక్సినేషన్ కార్యక్రమం విజయవంతం కావడానికి మీ అందరి సహకారం అవసరం. దేశమంతా సమిష్టిగా పనిచేసి పోలియో ను పారద్రోలాము. కరోనా ను కూడా లేకుండా చేద్దామని కోరారు. వీడియో కాన్ఫరెన్స్ లో తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి రిజ్వి, ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్, కరోనా నిపుణుల కమిటీ సభ్యులు డా గంగాధర్ పాల్గొన్నారు.

## పేషెంట్ జీరో'ను ఎప్పటికీ కనుక్కోలేము..!

(మొదటి పేజీ తరువాయి)

అన్ని దేశాలకు సాధ్యం కాకపోవచ్చని అభిప్రాయపడింది. ఇక కొన్ని దేశాల నుంచి వచ్చేవారికి వ్యాక్సిన్ తీసుకున్నట్లు రుజువు చూపించాలని కోరడాన్ని డబ్ల్యూహెచ్ఓ వ్యతిరేకించింది. ప్రస్తుతం కొన్ని దేశాల్లోనే ప్రారంభమైన టీకా పంపిణీ ప్రక్రియ వచ్చే 100రోజుల్లో అన్ని దేశాల్లో ప్రారంభమవ్వాలని ఆకాంక్షించింది. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకు వ్యాక్సిన్ సమానంగా అందేలా చూడాలని డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ గెబ్రెయేసస్ అభిప్రాయపడ్డారు.

## వికారాబాద్ జిల్లాలో తుపాకీ బుల్లెట్ల కలకలం

వికారాబాద్: వికారాబాద్ జిల్లాలో తుపాకీ బుల్లెట్ల కలకలం రేగింది. యాలాల మండలం అడాల్పూర్ అటవీ ప్రాంతంలో బుల్లెట్లతో పాటు బుల్లెట్లను భద్రపరిచే మ్యాగజీన్ కనిపించింది. అటవీప్రాంతంలో పశువులను మేపడానికి వెళ్లిన గ్రామస్తులు వాటిని గుర్తించారు. వెంటనే అటవీశాఖాధికారులకు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకుని, దర్యాప్తు చేస్తున్నారు. బుల్లెట్లను మ్యాగజీన్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా అడవిలో వేటకు వచ్చి వాటిని అక్కడ వదిలి వెళ్లారా.. లేదంటే ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే జంతువుల వేట కోసం కాల్పులు జరిగి ఉంటాయని గ్రామస్తులు చెబుతున్నారు.

## నలుగురు పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్

జనగామ: నలుగురు పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్ సస్పెన్షన్ చేశారు. హరితహారం కార్యక్రమ అమలులో నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.నిఖిల ఉత్తర్వులు జారీ చేశారు. చిల్పూర్ మండలం వంగాలపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, కృష్ణాజిగూడెం పంచాయతీ కార్యదర్శి విమల, రఘునాథపల్లి మండలం ఖిలేశాపూర్ పంచాయతీ కార్యదర్శి నజీర్, దేవరుప్పుల మండలం ధర్మగడ్డితాండ పంచాయతీ కార్యదర్శి సోమేశ్లను కలెక్టర్ సస్పెండ్ చేశారు.

## అంగరంగ వైభవంగా మడుపల్లి సంక్రాంతి సంబరాలు



మధిర, జనవరి 16, ప్రజాపాలన : సంక్రాంతి సందర్భంగా మడుపల్లి గ్రామం లో తెరాస పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో గెలిచిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ వాళ్ళు లింగాల కమల్ రాజు గారు హాజరైనారు. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు గారు మాట్లాడుతూ ఇంత గొప్పగా ముగ్గుల పోటీలు నిర్వహించడం పట్ల మడుపల్లి తెరాస పార్టీని అభినందించారు. ఈ పోటీలకు బహుమతులు ప్రధానం చేసిన దాతలు %జు=% గారిని (%జు=% చిట్స్ హైదరాబాద్), ఇంస్టైల్ రాము బ్రదర్స్ ని, గుజ్జర్లపూడి రవిని అలాగే వివిధ బహుమతులు ఇచ్చిన దాతలందరినీ అభినందించారు. ఈ సందర్భంగా కమల్ రాజు గారు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఈ పాలక వర్గంలో తప్పకుండా మడుపల్లి ని ప్రగతి పథం లో ఉంచుతామని హామీ ఇచ్చారు.అలాగే మధిర -మడుపల్లి రహదారి ని అభివృద్ధి చేయటమే కాకుండా వైరా నది మీద "కాజ్ వే కమ్ లిఫ్ట్" నిర్మాణానికి త్వరలో శంఖు స్థాపన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు గారు, మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరావు గారు, మునిసిపల్ చైర్-పర్సన్ మొండితోక లత గారు, మునిసిపల్ వైస్ చైర్-పర్సన్ విద్యా లత గారు,మునిసిపల్ తెరాస ఫ్లోర్ లీడర్ వై వి అప్పారావు గారు,6వార్డు కౌన్సిలర్ తొగరు వరలక్ష్మి ఓంకార్ గారు,7వ వార్డు కౌన్సిలర్ మేడికొండ కళ్యాణి కిరణ్గారు , సొసైటీ డైరెక్టర్ పుచ్చకాయల వెంకట నారాయణ గారు తెరాస నాయకులు మొండితోక జయాకర్ గారు, శీలం వెంకట రెడ్డి గారు,మధిర మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శీలం వీర వెంకట రెడ్డి గారు, కనుమూరి వెంకటేశ్వరావు గారు మడుపల్లి తెరాస నాయకులు తొగరు ఓంకార్ గారు, పారుపల్లి భద్ర రావు గారు, జి. సరవయ్య గారు, జల్లా కృష్ణారావు గారు బజ్జీల శ్రీను గారు, నీలం రాంబాబు గారు, పొదిలి గంగయ్య గారు, పగడాల భాస్కర్ రావు గారు గొర్రె ముచ్చు బాబురావు గారు, నంద్రు బాబు గారు, యేసుపోగు జమలయ్య గారు తదితరులు పాల్గొన్నారు.

# తెరపైకి గ్రేటర్ రాయలసీమ

**తిరుపతి, జనవరి 16, (ప్రజాపాలన) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు ముక్కలు అయింది. ఒక్క అమరావతి రాజధాని మూడు ముక్కలైంది. ఇదంతా గడచిన ఆరేళ్ల కాలంలోనే జరిగింది. కానీ విభజన అగ్గి మాత్రం అలా రాజుకుంటూనే ఉంది. ఇంకా అది మండుతూ మరిన్ని విభజనలకు చిచ్చు రేపుతూనే ఉంది. తాజాగా తెరపైకి కొత్త డిమాండ్ వింటే ఏపీవాసులు నిర్ఘాంతపోవాల్సిందే. గ్రేటర్ రాయలసీమ కావాలన్నది ఆ డిమాండ్. రాయలసీమ నాలుగు జిల్లాలతో పాటు నెల్లూరు, ప్రకాశం కలుపుకుని ఆరు జిల్లాలతో గ్రేటర్ రాయల సీమను ఇచ్చేయాల్సిందేనని మాజీ ఎంపీ గంగుల ప్రతాప్ రెడ్డి తాజాగా డిమాండ్ చేస్తున్నారు. గ్రేటర్ రాయలసీమ డిమాండ్ ఇప్పటిది కాదు, పాతదేనని గంగుల అంటున్నారు. తాను కాంగ్రెస్ ఎంపీగా ఉన్నపుడు 2014లో ఉమ్మడి ఏపీ విభజనకు ముందే కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి దీని మీద లేఖ రాశానని ఆయన చెబుతున్నారు. నాడు ఏపీ తెలంగాణాగా విడగొట్టారని, సీమకు మాత్రం అన్యాయం చేశారని ఆయన తాపీగా పాత కథను చెబుతున్నారు. దానికి ఇపుడు దుమ్ము దులుపుతున్నామని కూడా అంటున్నారు. ఇది సరైన సమయం అని కూడా ఆయనే అంటున్నారు. పైగా కచ్చితంగా రాయలసీమ రాష్ట్రం కల సాకారం అవుతుందని కూడా ధీమా వ్యక్తం చేస్తున్నారు.




గ్రేటర్ రాయలసీమ ఉద్యమానికి ముహూర్తం కూడా గంగుల పెట్టేశారు. సంక్రాంత్రి తరువాత ఆరు జిల్లాల్లో పర్యటనలు ఉంటాయని చెబుతున్నారు. ముందుగా గ్రేటర్ రాయలసీమకు అనుకూలంగా ఉన్న నాయకులతో మాట్లాడి ఉద్యమ వేదికను ఏర్పాటు చేసుకుంటామని కూడా ఆయన అంటున్నారు. ఆ తరువాత అతి పెద్ద ఉద్యమంగా ఇది మారుతుందని, సీమ జనం నూటికి నూరు శాతం మద్దతు ఇస్తారని కూడా గంగుల గట్టిగానే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఓ వైపు చూస్తే తిరుపతి లోక్ సభ ఉప ఎన్నికలు ఉన్నాయి. మరో వైపు మూడు రాజధానుల సమస్య ఉంది. జగన్ బలమైన ముఖ్యమంత్రిగా ఉన్నారు.

పైగా అయనకు ఈ ఆరు జిల్లాల్లో ఎదురులేని సీన్ ఉంది. అందుకే జగన్‌ని రాజకీయంగా ఇబ్బంది పెట్టేందుకు తెరవెనక నుంచి కొన్ని పార్టీలు శక్తులు ఉం డి ఇలాంటి డిమాండ్లు తెస్తున్నాయా అన్న అనుమానాలు అయితే అం దరిలో కలుగుతున్నాయి. నిజానికి జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాయలసీమకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఎత్తిపోతల పథకానికి కూడా ఆయన తాజాగా అనుమతులు తెచ్చారు.

హైకోర్టుని కర్నూలులో పెట్టాలనుకుంటున్నారు. అనంతపురంతో పాటు తిరుపతిని పారిశ్రామిక హబ్‌గా చేయాలనుకుంటున్నారు. కడపలో స్టీల్ ప్లాంట్ కి పునాది రాయి వేశారు. ఇంకా పరిశ్రమలు రప్పిస్తున్నారు.

ఇలా సీమలో వైఎస్సార్ కుటుంబం బలం గా ఉంటే రాజకీయంగా మనుగడ కష్టమన్న భావనతోనే ఈ ఉద్యమా నికి ఎవరైనా తెర వెనక ప్రోత్స హిస్తున్నారా అన్న డౌట్లు అయితే వస్తున్నాయి. మరి సీమ బిడ్డగా జగన్ దీన్ని ఎలా ఎదుర్కొంటారో చూడాలి.

# టమాటా... ఢమాల్



**కర్నూలు, జనవరి 16, (ప్రజాపాలన) :** మాటలు కోటలు దాటడం అనే మాట విన్నాం కదా. కానీ వైసీపీ విషయంలో మాత్రం.. మాటలు కోటలు కాదు.. కోట్లకి కోట్లు దాటుతాయి. కానీ.. అమలు విషయంలో మాత్రం పట్టింపే ఉండదు. ఎన్ని కష్టాలు పడుతున్నా.. ప్రభుత్వం పట్టించు కుంటుంది అనే ఆశ పెట్టుకోవడం అంతా అమాయకత్వమే అనిపిస్తుంది ఏపీ ప్రజలకి. ఇప్పుడిప్పుడే ఒక్కొక్కటిగా అర్థం అవుతోంది. కర్నూలు అంటే టమాట.. టమాట పంట అంటే కర్నూలు అన్నట్లుగా ఉంటుంది. ఎంత నష్టం వచ్చినా.. ప్రతి ఒక్కరికీ మంచి టమాట అందించాలని అక్క డి రైతులు అంతా టమాట పంట పుల్లుగా పండిస్తారు. కానీ.. వారికి ఎప్పుడూ రేటు మాత్రం గిట్ట బాటు కాదు. పెట్టుబడులు, కూలీ ఖర్చులు అనే విషయాన్ని వదిలేస్తే.. కనీసం మార్కెట్ కి తీసుకొచ్చే దారి ఖర్చులు కూడా రావు. వచ్చిన లోడ్ వెనక్కి వెళ్లలేదు అక్కడ ఉండలేదు.. అమ్ముడు పోదు.. పోనీ పారబోసి పోదామంటే డీజిల్ ఖర్చులు కూడా రావు.ఇదీ అక్కడి రైతుల పరిస్థితి. మరీ దారుణంగా.. పావలా అద్దురూపాయి కేజీ అంటూ.. రైతుని అవమానించడం కూడా కర్నూలు ఏరియాలో మామూలే. కానీ.. రైతుల్నుంచి పంట దళారీల చేతికి పోగానే మాత్రం రేటు పెరుగుతుంది. వినియోగ దారులు ఇంటికి తీసుకెళ్లే టైంకి పంట రేటు భారీగానే ఉంటుంది. ఇటు రైతు.. అటు కొనుక్కునే వారు నష్టపోతారు. మధ్యలో దళారీలు ఫుల్లుగా సంపాదించుకుంటారు.ఈ వ్యవస్థకి సొల్యూషన్ చూసుకోవడం రైతులతో అయ్యే పని కాదు. పట్టించుకుంటే ప్రభుత్వంతో అవుతుంది. కానీ.. ప్రభుత్వం పట్టించుకుంటుందా అన్నదే ప్రశ్న. కర్నూలు టమాట గురించి.. అక్కడ రైతులపై జరుగుతున్న దోపిడీల గురించి.. పార్టీలకీ ప్రభుత్వాలకి తెలీదంటే నమ్మడానికి ఎవరూ రెడీగా లేరు. ఎన్ని ఆందోళనలు జరుగుతున్నా పట్టించుకున్న పాపాన పోరు.అందుకే.. రోడ్డుమీదే పారబోసి వెళ్తున్నారు రైతులు. అయినా సరే.. ప్రజాప్రతినిధులు, అధికారులు గప్‌చుప్ గా ఉంటారు. మరి ముందు నుంచీ ఇస్తున్న హామీల మాటేమిటి సీఎం సార్ అంటే మాత్రం.. జగన్ ఉలకరు పలకరు. రేట్లని బ్యాలెన్సింగ్ చేయడానికి 3 వేల కోట్లు కేటాయిస్తాం.. రైతులకి రేట్ల విషయంలో ప్రాబ్లమ్ రాకుండా చూస్తాం అని.. ఎన్నికలకి ముందైతే పెద్ద పెద్ద హామీలు ఇచ్చారు. మరి ఇప్పుడు ఎందుకు నోరు మెదపడం లేదో.. రెండేళ్లవుతున్నా.. తీరిక దొరకడం లేదో అవెవ్వరికీ అర్థం కావడం లేదు.

# రెస్ట్ మూడ్‌లో మంత్రులు

**విజయవాడ, జనవరి 16, (ప్రజాపాలన) :** ఓ వైపు విధ్వంస రాజకీయాలతో ఏపీ అట్టుడిగిపోతోంది. నిజానికి అలాంటి పెద్ద సంఘటనలు ఏవీ జరగ లేదు కానీ విపక్షం రచ్చ రాద్ధాంతం ఆ రేంజిలో ఉంది. దానికి తోడు టీడీపీ అనుకూల మీడియా చేస్తున్న హడావుడి అంతా ఇంతా కాదు, ఏపీలో ఏదో జరిగిపోతున్నట్లుగా కథనాలు అల్లుతున్నారు, కలరింగ్ ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో జగన్ ప్రభుత్వం కచ్చితంగా డిఫెన్స్ లో పడుతోంది. మరి సర్కార్ తరపున బాధ్యత తీసుకుని మాట్లాడే మంత్రులు ఉన్నారా అంటే బూతద్దంలో వెతకాల్సిందే.ఏపీలో జగన్ ప్రభుత్వంలో పాతిక మంది దాకా మంత్రులు ఉన్నారు. వీరిలో నలుగురైదుగురు తప్ప మిగిలిన వారు ఎందుకో అసలు నోరు అసలు విప్పడంలేదు. తమ జిల్లాలో రచ్చ జరుగుతున్నా కూడా ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్న పుష్ప శ్రీవాణి మౌనమే నా భాష అంటున్నారు. అలాగే బొత్స సత్యనారాయణ వంటి వారు కూడా పూర్తిగా చొరవ తీసుకోలేకపోతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఉన్న మంత్రి సీదరి అప్పలరాజు అయితే ఉలుకూ పలుకూ లేదు. మంత్రి అవంతి శ్రీనివాస్ వంటి ఒకరిద్దరు మాత్రమే జరుగుతున్న వాటి మీద ఎప్పటికపుడు స్పందిస్తున్నారు.ఏపీలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అని ఒకరు ఉన్నారా అన్న చర్చ అయితే వస్తోంది. ఆయన అసెంబ్లీలో కనిపించడమే తప్ప బయట అసలు మాట్లాడిన సందర్భమే ఈ మధ్యకాలంలోలేదు. రాయల సీమ జిల్లాలను ఈ మధ్య బీజేపీ టార్గెట్ చేసింది. మరో వైపు జేసీ బ్రదర్స్ కూడా రచ్చ చేస్తున్నారు. ఆయిన అతి కీలకమైన పోస్టులో ఉన్న బుగ్గన వంటి వారు ఎందుకో సైలెంట్ అయ్యారు. అదే విధంగా మిగిలిన మంత్రుల తీరు కూడా ఉంది. వీరంతా జగనే అంతా చూసుకుంటారు అని భావిస్తున్నారు తప్ప తమ ప్రభుత్వం మీద వస్తున్న బురదను తాము కూడా కడగాలని కనీసంగా ఆలోచించడంలేదు.ఏపీలో మంత్రులు లిస్ట్ పెద్దగా ఉన్నా కూడా ప్రభుత్వానికి బాసటగా అర్ధవంతంగా మాట్లాడే వారు కరవు అయ్యారని మొదటి నుంచి విమర్శ ఉన్న మాట వాస్తవమే. ఇపుడు రెండేళ్ళకు జగన్ సర్కార్ చేరువ అవుతున్న నేపథ్యంలో మంత్రుల పనితీరు మరింతగా చర్చకు వస్తోంది. హోం మంత్రిగా మహిళను నియమించామని జగన్ గొప్పగా చెప్పుకున్నారు కానీ ఆమె పనితీరు మాత్రం పేలవంగా ఉందనే విమర్శలు ఆది నుంచి ఉన్నాయి. మొత్తానికి చూసుకుంటే ఈ మంత్రులతో మరో పది నెలల పాటు జగన్ వేగాల్సి ఉంది. ఇంతలో ఎన్ని రకాలైన విమర్శలు సర్కార్ ఎదుర్కొంటుందో కూడా చూడాలి.

# దీదీకి అండగా శివసేన

**బెంగాల్, జనవరి 16, (ప్రజాపాలన) :** శివసేన ఇప్పుడు బీజేపీని అడ్డుకునే ప్రయత్నం అడుగడుగునా చేయాలని నిర్ణయించింది. బీజేపీ ఓటమి ప్రధాన లక్ష్యంగా శివసేన పనిచేస్తుంది. మహారాష్ట్రలో తమ కూటమి ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించేందుకు బీజేపీ అడుగడుగునా ప్రయత్నిస్తుండటం శివసేనకు చికాకు తెప్పిస్తుంది. తమ ప్రభుత్వాన్ని కూల్చే లక్ష్యంగానే బీజేపీ ఇప్పటికీ పావులు కదుపుతుండటాన్ని శివసేన తట్టుకోలేకపోతుంది. అందుకే ఏ మాత్రం అవకాశం ఉన్నా ఎక్కడైనా బీజేపీ విజయాన్ని అడ్డుకోవాలని శివసేన భావిస్తుంది. వచ్చే ఏడాది పశ్చిమ బెంగాల్ ఎన్నికలు జరుగుతున్నాయి. మొన్నటి వరకూ పశ్చిమ బెంగాల్ లో పోటీ చేయాలా? వద్దా? అన్న దానిపై ఎటూ తేల్చుకోలేని శివసేన తాజాగా నిర్ణయం తీసుకుంది. బెంగాల్ లో పోటీ చేయాలని నిర్ణయించింది. దాదాపు వంద స్థానాల్లో పోటీ చేసేం దుకు శివసేన సిద్ధమవుతుంది. తద్వారా బీజేపీ దూకుడుకు కళ్లెం వేయాల





న్నది శివసేన వ్యూహంగా కన్పిస్తుంది. బీజేపీ అనుసరిస్తున్న ఫార్ములానే శివసేన అనుసరించా లని డిసైడ్ అయింది.

బీహార్ ఎన్ని కల్లో ఎంఐఎం పోటీ చేయడం ద్వారా ముస్లిం ఓటు బ్యాంకు ను ఆర్జేడీకి దూరం చేయగలిగింది. ఫలి తంగా ఆర్జేడీ తృటిలో అధికారాన్ని కోల్పోయింది. ఇప్పుడు అదే తరహా లో బీజేపీ ఓటు బ్యాంకుకు గండి కొట్టేందుకు శివసేన రంగంలోకి దిగాలని నిర్ణయించింది. ఇప్పటికే బీజేపీ మమత బెనర్జీని ఇబ్బంది పెడుతుంది. టీఎంసీలో ఉన్న నేతలను ఆపరేషన్ ఆకర్ష్ ద్వారా పార్టీలో చేర్చుకుంటుంది. అలాగే బీజేపీలో ప్రాధాన్యత దక్కని నేతలను శివసేనలో చేర్చుకోవాలని ఆ పార్టీ భావిస్తుంది.

శివసేన నేతలు ఇప్ప టికే పశ్చిమ బెంగాల్ లో పోటీ పై ఒక నిర్ణయానికి వచ్చారు. బర్రాక్ పూర్, బంకుర, విష్ణుపూర్, దుం దుం, మిడ్నాపూర్, సౌత్ 24 పరగ ణ, హుగ్లీ, కోల్ కత్తా, రఘుర్గావ్ ప్రాంతాల్లో శివసేన పోటీ చేసే అవకాశాలున్నాయి. దీనిపై పూర్తి స్థాయిలో అవగాహన తెచ్చుకునేం దుకు ఉద్ధవ్ థాక్రే త్వరలో పశ్చిమ బెంగాల్ లో పర్యటించనున్నారు. మొత్తం మీద శివసేన బీజేపీని దెబ్బతీసేందుకే బెంగాల్ లో పోటీకి దిగాలని నిర్ణయించింది. అయితే ఏ మేరకు ప్రభావం చూపుతుంద న్నది ఎన్నికల తర్వాతనే తేలనుంది.

# కర్నూలులో మట్టి మాఫియా

**కర్నూలు, జనవరి 16, (ప్రజాపాలన) :** ఇసుక మాఫియా.. మట్టి మాఫియా.. ఇలా మాఫియాల పేరుతో ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నాయి. అక్రమంగా ఇసుక, మట్టి దందా రాజ్యమేలుతున్నారు. మరోవైపు అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కర్నూలు జిల్లా మహానంది మండలం గాజుల పల్లె గ్రామ సమీపంలో ఉన్నఎర్రమట్టిని అక్రమంగా కొందరు దుండగులు తరలిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ ఎర్ర మట్టిని ఇటుకల బట్టీలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. యథేచ్ఛగా తరలిస్తున్న వీటిపై అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తూ ఉన్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు ఈ మట్టి కోసం అక్రమార్కులు పక్కన ఉన్న పంట పొలాలను కూడా నాశనం చేస్తున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట కళ్లెదుటే నాశనం అవుతుందని అధికారులకు మొర పెట్టుకున్నా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహిస్తున్నారు. మట్టి తరలించే వాహనాలు గ్రామం గుండా అధిక వేగంతో వెళుతుడంతో ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్థులు ఆందోళన పడుతున్నారు. మట్టి కోసం పక్క పొలాల్లో 5 నుంచి 10 అడుగుల వరకు మట్టి తవ్వుతుంటే... పొలాలు పనికి రాకుండా పోయి... పండించాడనికి కూడా రాకుండా పోతున్నాయి. నల్లమల ఫారెస్ట్ అనుకుని బంజరు భూములు...అంకిరెడ్డి చెరువులో ఈ మట్టి మాఫియా అక్రమంగా మట్టిని తవ్వి సొమ్ము చేసుకుంటున్నారు.అధికారుల అండదండలతో రెచ్చిపోతున్న ఈ అక్రమార్కుల ఆగడాలను అరికట్టాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. అదే విధంగా పొలాలు నాశనం అవుతున్నా పట్టించుకోని అధికారులను నిలదీసి ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న మాఫియాపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పలువురు కోరుతున్నారు.

# కేంద్రం అడుగులెటు...

**న్యూఢిల్లీ, జనవరి 16, (ప్రజాపాలన) :** ప్రజాస్వామ్యంలో ప్రజలు నిస్సహాయులవుతున్నారా? ప్రతిపక్షాలు వైఫల్యం చెందుతున్నాయా? ఏకచ్ఛత్రాధిపత్య పాలనలో ఎక్కడో లోపం గంట కొడుతోంది. అత్యుత్సాహంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పుడు దాని మెడలు వంచే బాధ్యత ప్రతిపక్షాలది. ఆందోళనలు, నిరసనలతో ప్రభుత్వాన్ని నిలదీసి ప్రజల ముందు నిలబెట్టాలి. సర్కారు దిగి రావాలి. ఇదంతా రాజకీయంలో భాగం. కానీ రాజకీయ నిర్ణయాలను సైతం న్యాయవ్యవస్థ సరిదిద్దాల్సిన దుస్థితి దేశంలో ఏర్పడుతోంది. ప్రభుత్వమూ, ప్రతిపక్షాలు న్యాయ ఛత్రం కింద రక్షణ పొందుతున్నాయి. ఇప్పటికే దేశంలో న్యాయ క్రియాశీలత్వం (జ్యుడిషియల్ యాక్టివిజం) పెరిగిపోయిందని గగ్గోలు వినిపిస్తోంది. మరో వైపు తమ తమ అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు కోర్టుల ఛత్రం కింద సేఫ్ గేమ్ ఆడాలని చూస్తున్నాయి. తాజాగా వ్యవసాయ చట్టాలపై తాను జోక్యం చేసుకుంటానంటూ సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు ఇందుకు సరికొత్త ఉదాహరణ. రామజన్మభూమి వంటి సీరియస్ ఇష్యూలో భారతప్రభుత్వాన్ని సర్వోన్నత న్యాయస్థానం గట్టున పడేసింది. ముందుకు వెళ్లలేక, వెనక్కి తగ్గలేక సతమతమవుతున్న వ్యవసాయ చట్టాల విషయంలోనూ న్యాయ సమీక్ష ఇప్పుడు కేంద్రానికి రక్షణ కాబోతోంది. పరువు దక్కించుకునేందుకు అదే ప్రత్యామ్నాయంగా కనిపిస్తోంది. పంటల విక్రయాలు, ఉత్పత్తులు, ధరవరల నిర్ణయాలను మార్కెట్ శక్తుల ఇష్టారాజ్యానికి వదిలేస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన వ్యవసాయ చట్టాలపై ఉత్తరభారతంలో తీవ్ర ఆందోళనలు చెలరేగుతున్నాయి. కేంద్రం గుక్కతిప్పుకోలేకపోతోంది. కానీ కాంగ్రెస్ వంటి ప్రధాన ప్రతిపక్షం , ఇతర ప్రాంతీయ పార్టీలు ఈవిషయంలో తమంతతాము చొరవ తీసుకుని ఉద్యమాన్ని పతాకస్థాయికి తీసుకెళ్లలేకపోతున్నాయి. దక్షిణ భారత దేశంలో ఆంధ్రా, తెలంగాణల్లోని ప్రాంతీయపార్టీలైతే చేతులెత్తేశాయి. దీనిపై ఒక స్పష్టమైన విధానాన్ని ఆంధ్రాముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇంతవరకూ ప్రకటించలేకపోయారు. తెలంగాణ ముఖ్యమంత్రి వ్యతిరేకించి తన నిర్ణయాన్ని వెనక్కి తీసేసుకున్నారు. వ్యవసాయ చట్టాల అమలు తీవ్రత ఏమిటో, భవిష్యత్తులో దీని ప్రభావం రైతాంగంపైనా, సమాజంపైనా ఏవిధంగా పడనుందో తెలియచెప్పే బాధ్యతను విపక్షాలు తీసుకోలేకపోయాయి. దక్షిణభారత రైతులు ముందుకు కదలకపోవడానికి ప్రధాన కారణం వారికి అవగాహన కల్పించడంలో సంఘటితం చేయడంలో ప్రతిపక్షాల ఉదాసీనతే. ఇందిరాగాంధీ హయాంలో అనధికారికంగా సూపర్ కేబినెట్, ప్యారలల్ కేబినెట్, కిచెన్ క్యాబినెట్ అంటూ రకరకాల పేర్లతో కోటరీ హవా నడిచేది. ఎంతోకొంత ప్రజాజీవితంలో ఉన్నవాళ్లు ప్రదాని నిర్ణయాలపై ప్రభావం చూపేవారు. పైకి ఇందిరాగాంధీ నిర్ణయంగా ఏకపక్షంగా కనిపించినప్పటికీ కోటరీలోని మూడు వ్యవస్థలు సమాచారాన్ని సేకరించి ప్రధానికి నివేదించడం, అందులో వ్యత్యాసాలు ఉంటే సరిచూసుకోవడం జరిగేది. తద్వారా చెక్ పాయింట్‌గా పార్టీలోని ఆంతరంగికులను వినియోగించుకునేవారు ఇందిర. కానీ మోడీహయాంలో అటువంటి ఏర్పాట్లు కనిపించడం లేదు. వ్యవసాయ చట్టాలను భారతీయ కిసాన్ సంఘ్ వంటి ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలే వ్యతిరేకించినా ముందుకే వెళుతున్నారు. దేశంలో కీలక నిర్ణయాలు, చట్టాల వంటి వాటిపై క్యాబినెట్ లో అధ్యయనం సాగుతున్న తీరు కనిపించడం లేదు. మొత్తం వ్యవహారాలకు, మంత్రిమండలి నిర్ణయాలకు ఏక కేంద్రంగా సమాంతర క్యాబినెట్‌గా ప్రదానమంత్రి కార్యాలయం కొనసాగుతోంది. కేంద్రంలో చాలామంది సీనియర్ మంత్రులున్నారు. దేశ రాజ్య వ్యవస్థపైనా, వ్యవసాయరంగంపైనా కాకలు తీరిన వారికీ కొదవ లేదు. పరోక్ష సంభాషణల్లో వ్యవసాయ చట్టాలపై బీజేపీ నాయకులు కూడా పెదవి విరుస్తున్నారు. అయినప్పటికీ వ్యవసాయచట్టాలు అమల్లోకి వచ్చేశాయి. తామేం చేసినా చెల్లుబాటవుతుందనే ప్రధాని ఏకపక్ష ధోరణి ఇక్కడ తేటతెల్లమవుతోంది. వ్యవసాయ రంగానికి గిట్టుబాటు ధర కావాలంటే ఉత్పత్తి ధరపై కనీసం 50 శాతం అదనంగా రేటు ఉండాలని స్వామినాథన్ కమిషన్ సూచించింది. దానిని అమల్లోకి తీసుకురావడానికి ప్రయత్నించాల్సిన ప్రభుత్వం మరో మార్గాన్ని ఎంచుకుంది. కనీసమద్దతు ధరకే మంగళం పాడేసింది. ఓపెన్ మార్కెట్ లో అమ్ముకుంటే 2022 నాటికి రైతు ఆదాయం రెట్టింపు అవుతుందని నమ్మబలుకుతోంది. ఈ వ్యవసాయ చట్టాల్లో కనీస మద్దతు ధర ప్రస్తావన లేకపోవడాన్ని బట్టి చూస్తే మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాలకు రైతులను వదిలేస్తున్నట్లుగానే భావించాలి. గతంలో దళారులు పంటపై అప్పులిచ్చి కళ్లాల నుంచే ఉత్పత్తిని తోలుకుపోయేవారు. ఆరుగాలం శ్రమించిన అన్నదాత వెక్కిళ్లతో వెనుదిరగాల్సి వచ్చేది. ఇప్పుడు మరో రూపంలో కార్పొరేట్ సంస్థలు అదే పని చేస్తాయి. దీనివల్ల వినియోగదారునికైనా ప్రయోజనం ఉంటుందా? అంటే అదీ శూన్యమే. ఉదాహరణకు పండ్ల విక్రయాన్ని తీసుకుంటే సూపర్ మార్కెట్లలో రేట్లు గూబగుయ్యి మనిపిస్తున్నాయి. బహిరంగంగా దొరికే చోట్లనే చౌకగా పండ్లు లభిస్తున్నాయి. భవిష్యత్తులో ఆకుకూరలు మొదలు కూరగాయులు, పండ్లు, ఆహార ధాన్యాలు అన్నిటిపైనా కార్పొరేట్ శక్తుల ప్రాబల్యం పెరిగిపోతుంది. కనీసమద్దతు ధరకు హామీ ఇస్తున్నామంటూ కేంద్రం ప్రకటిస్తోంది. చట్టంలో లేని హామీ, ప్రమాణాలు, మాట వరసకు చెప్పే మాటలు ఎన్నికల వాగ్దానాల వంటివే .ప్రతిపక్షాల బలహీనతను, రైతాంగం నిస్సహాయతను తన అడ్డగోలు నిర్ణయాలకు ఆధారంగా చేసుకొంటే ప్రజాప్రభుత్వమనిపించుకోదు.

# చికెన్ మార్కెట్.. డీలా

**న్యూఢిల్లీ, జనవరి 16, (ప్రజాపాలన) :** ప్రాణాంతకమైన బర్డ్ ఫ్లూ వైరస్ రోజురోజుకూ దేశంలో విస్తరిస్తున్న నేపథ్యంలో కోట్లాది రూపాయల విలువ చేసే మాంస పరిశ్రమపై అనిశ్చితి దోబూచులాడుతోంది. ఆసియాలోని అతిపెద్ద చికెన్ మండీ అయిన ఢిల్లీలోని ఘాజీపూర్ చికెన్ షాపులు వెలవెలబోతున్నాయి. బర్డ్ ఫ్లూ వ్యాప్తితో ఈ అతి పెద్ద మండీ సైతం మూడురోజులుగా మూతపడింది. కాగ జాతీయ రాజధానిలో పౌల్ట్రీ సంబంధిత వ్యాపారాలన్నింటిపై పది రోజుల పాటు ఢిల్లీ ప్రభుత్వం నిషేధం విధించడం తెలిసిందే.ప్రభుత్వం కోళ్ల వ్యాపారంపై నిషేధం ప్రకటించడంతో ఘజియాపూర్ చేపలు, కోళ్ల మార్కెట్ వెలవెలబోతోంది. రోజువారీ వ్యాపారం సాగకపోవడంతో ఉసూరుమంటూ షాపుల సమీపంలో కూర్చున్ని ఉన్న వ్యాపారులు ఇలాంటి ఉత్పాతాన్ని తాము ఎన్నడూ చూడలేదన్నారు. గతంలో బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తి చెందినప్పుడు కూడా ఇలా పరిశ్రమపైనే ఎన్నడూ నిషేధం పెట్టలేదని వారు వాపోయా



రు. బర్డ్ ఫ్లూ గురించి మాకు పెద్దగా తెలీదు కానీ, మేం ప్రతిరోజూ అత్యంత నైపుణ్యంతో జాగ్రత్తతో మా పనిచేస్తూ ఉంటాం. కోళ్లఫారాలు మాకు ధ్రువపర్చిన కన్‌సైన్‌మెంట్‌నే పంపుతుంటారు. దాన్ని ఘాజీపూర్ మండీలో డాక్టర్ తనిఖీ చేస్తారు. పైగా కస్టమర్లు కూడా మండిలో కొనేముందు ధ్రువపత్రం చూపమని అడుగుతారు అని మండిలోని వ్యాపారి మహమ్మద్ ఇష్తికర్ చెప్పారు. ప్రతిరోజూ ఘాజీపూర్ మండీలో కోట్లరూపాయల విలువైన వ్యాపారం జరుగుతుంటుంది. వేలాది మంది కూలీలు ఇక్కడ 24 గంటలూ పనిచేస్తూంటారు. బర్డ్ ఫ్లూ వ్యాప్తి నేపథ్యంలో మళ్లీ లాక్ డౌన్ తరహా నిషేధం విధిస్తారేమోనని భీతిల్లిన కూలీలూ తమ ఇళ్లకు వెళ్లిపోయారు.అయితే ప్రభుత్వం విధించిన 10 రోజుల బ్యాన్ తర్వాత మా కార్యకలాపాలను పునరుద్ధరించుకోగలమని నమ్ముతున్నాం. అయితే మరో లౌక్ డౌన్ భయంతో వందలాది కూలీలు వెళ్లిపోవడంతో మండీని తెరిచినా బిజినెస్ మునుపటిలో పుంజుకోవడానకి చాలా సమయం పడుతుందని మరోక స్థానిక వ్యాపారి చాంద్ మహమ్మద్ చెప్పాడు. ఏవైరస్ వచ్చినా సరే సాధారణ కూలీల బతుకుపైనే వేటుపడుతుందని ఘాజీపూర్ మండి నిషేధ ఉదంతం కూడా తేటతెల్లం చేస్తోంది.

ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 17, జనవరి 2020

# నిరసన మహిళారైతుల హక్కు

ఢిల్లీ సరిహద్దులలో రైతులు కొనసాగిస్తున్న ఉద్యమానికి సంబంధించి సుప్రీంకోర్టులో దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాల విచారణ సందర్భంగా 'స్త్రీలు, వృద్ధులు ఈ నిరసనలో ఉండనవసరం లేదు, వాళ్ళను ఇళ్లకు వెళ్ళమని చెప్పండి' అని ప్రధాన న్యాయమూర్తి రైతుల తరఫున వాదిస్తున్న న్యాయవాదులతో అన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో పితృస్వామిక ఆలోచనావిధానం ఎంతగా పాతుకు పోయిందో ఈ వ్యాఖ్యలు నిరూపిస్తాయి. ఇది, దేశపౌరులుగా నిరసన తెలపడానికి మహిళలకు ఉన్న ప్రాథమిక హక్కును కాలరాయడమే కాదు, ఈ ఉద్యమంలో మహిళా రైతులుగా నిరసన తెలిపే హక్కు కూడా వారికి లేదని చెప్పటమే అవుతుంది. వ్యవసాయరంగానికి మహిళా రైతులు మహిళా వ్యవసాయ కూలీలు చేస్తున్న దోహదం పట్ల సుప్రీంకోర్టుకు ఏమాత్రం అవహగాన లేదనే వాస్తవాన్ని ఈ వ్యాఖ్యలు బయటపెడుతున్నాయి. ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యలు 'మగవాళ్ళు ఉద్యమాలు చేస్తారు, మహిళలు ఇళ్లకు వెళ్ళండి' అనే ధోరణిని ప్రతిఫలిస్తున్నాయి. యాభై రోజులకు పైగా ఢిల్లీ సరిహద్దుల లోను, దేశవ్యాప్తంగాను సాగుతున్న రైతాంగ ఉద్యమంలో పురుషులే కాదు పెద్ద సంఖ్యలో మహిళారైతులు, వ్యవసాయ కూలీలు కూడా పాల్గొంటున్నారు. పంజాబ్, హర్యానా రాష్ట్రాలతో పాటు ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర నుంచి కూడా మహిళలు, పురుషులు, వృద్ధులు ప్రతిరోజు ఢిల్లీ సరిహద్దులకు నిరంతరం ప్రవాహంలాగా వెళుతున్నారు. దేశ చరిత్రలో మొట్టమొదటిసారి అన్ని సెక్షన్ల రైతులు సాగుదారులు, కౌలుదారులు, మహిళారైతులు, ఆదివాసీ రైతులు, వ్యవసాయకూలీలు%--% వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కబంధ హస్తాలకు ధారాదత్తం చేయవద్దని ముక్త కంఠంతో నినదిస్తున్నారు. మూడు వ్యవసాయ చట్టాలు తమకు ఏ విధంగా హాని కలిగిస్తాయో మహిళా రైతులు అర్థం చేసుకుంటున్నారు. ఇప్పటికే సంక్షోభంలో కూరుకుపోయిన తాము మరింతగా నష్టపోకుండా ఉండాలంటే కొత్త సాగుచట్టాలు రద్దయ్యే వరకు పోరాడటం ఒక్కటే మార్గమని నమ్ముతున్నారు. ఉద్యమంలో మహిళా రైతుల భాగస్వామ్యాన్ని మొదట్లో మీడియా పట్టించుకోక పోయినప్పటికీ వారి సంఖ్య గణనీయంగా ఉండడంతో వారి గురించిన కథనాలు, ఇంటర్వ్యూలు ఇవ్వక తప్పలేదు. ఉద్యమంలో ఎందుకు పాల్గొంటున్నారో మహిళలు చాలా స్పష్టంగా చెబుతున్నారు. వాళ్లు ఢిల్లీ సరిహద్దులలో తక్కువసంఖ్యలోనే ఉన్నప్పటికీ పంజాబ్, హర్యానాలలో ప్రతి గ్రామంలో, ప్రతి పొలంలో వారి నిరసన సాగుతూనే ఉంది. చాలా గ్రామాలలో ఇంటిలోని మగవాళ్ళు ఢిల్లీ సరిహద్దులలో ఆందోళన చేస్తుంటే మహిళలు ఇళ్లు, పొలాలు చూసుకుంటున్నారు. భూమిని దున్ని నాట్లు వేస్తున్నారు. ఢిల్లీ సరిహద్దులలో కూర్చున్న ఒకొక్క పురుషుడి కుటుంబం నుంచి కనీసం ఇద్దరు మహిళలు వారి సొంత ఊళ్లలో ఆ ఉద్యమాన్ని రకరకాల రూపాలలో కొనసాగిస్తున్నారు. కొత్త సాగుచట్టాలు మొత్తంగా రైతుల ప్రయోజనాలకు హాని కలిగించటమే కాదు, వ్యవసాయరంగంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న చిన్న సన్నకారు రైతులు, భూమిలేని వ్యవసాయకూలీలలో అత్యధికులుగా ఉన్న మహిళారైతులపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. ఇప్పటికే రైతులుగా గుర్తింపు లేక, భూమి, నీరు, అడవులు వంటి వనరులపై సమాన హక్కులు లేక, సాగుకు అవసరమైన రుణాలు, సబ్సిడీలు, బడ్జెట్‌లు మార్కెట్ సౌకర్యాలు వంటి మద్దతు వ్యవస్థలు అందుబాటులో లేక ప్రతికూల పరిస్థితిని ఎదుర్కొంటున్న మహిళా రైతులకు ఈ చట్టాలు మరింత నష్టాన్ని కలిగిస్తాయి. సాగుదారులుగా మహిళారైతులు నష్టపోవటంతో పాటు మార్కెట్ ధరల అస్థిరత్వం కారణంగా వ్యవసాయ కూలీలలో అత్యధికులుగా ఉన్న మహిళల వేతనాలపై కూడా పరోక్ష ప్రభావం పడుతుంది. మహిళారైతులు ప్రస్తుతం తమ ఉత్పత్తులను మార్కెట్‌యార్డుల బయట ఎక్కువగా చిన్న వ్యాపారస్థులకు అమ్ముకుంటున్నారు. మార్కెట్ యార్డులు, కనీస మద్దతు ధర ఉన్నప్పుడు, మార్కెట్ బయట కొనుగోలు చేసే చిన్న వ్యాపారస్థులకు కూడా కనీస మద్దతు ధర ఒక కొలమానంగా ఉంటుంది. మార్కెట్‌యార్డులు లేకుండా వ్యాపారస్థులే ధరలు నిర్ణయించే పరిస్థితి ఏర్పడి మహిళా రైతులు మరింత నష్టపోతారు. దేశవ్యాప్తంగా మహిళారైతులు ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పడుతున్నారు. వారు ఇప్పటికే ప్రభుత్వం నుంచి తగినంత సహాయం అందక తమ ఉత్పత్తులను మార్కెట్ చేసుకోవటంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ కొత్త చట్టాల అమలుతో వారు పెద్ద కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడవలసి ఉంటుంది. రైతులకు కంపెనీలకు మధ్య తలెత్తే వివాదాల పరిష్కారాన్ని కొత్త చట్టం సివిల్ కోర్టుల పరిధి నుంచి తీసివేసి ప్రభుత్వ అధికారులకు కట్టబెడుతున్నది. పేద రైతులు వివాదాల పరిష్కారానికి అధికారుల చుట్టు తిరగటం తలకు మించిన భారమవుతుంది. అత్యధిక శాతం రైతులు, ప్రత్యేకించి మహిళా రైతులు అక్షరాస్యత లేనివారు, వాళ్ళకి ఒప్పందాలను అర్థం చేసుకునే సామర్థ్యం ఉండదు. నిత్యావసర వస్తువుల సవరణ చట్టం వల్ల ఆహారధాన్యాల ధరలు పెరిగిపోయి వినియోగదారులకు నష్టం కలుగుతుంది. ఇది పేద కుటుంబాలకు చౌక ధరలకు ఆహారధాన్యాలను అందించే ప్రభుత్వ పంపిణి వ్యవస్థకు గొడ్డలిపెట్టు అవుతుంది. జనవరి 18వ తేదీని 'మహిళా కిసాన్ దివస్', అంటే మహిళా రైతుల నిరసన దినోత్సవంగా జరపాలని ఢిల్లీలో ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న సంయుక్త కిసాన్ మోర్చా (400కు పైగా రైతు సంఘాలు, సంస్థల ఐక్య వేదిక) పిలుపు నిచ్చింది. ఈ పిలుపు వ్యవసాయరంగంలో మహిళల పాత్రను గుర్తించి వారి గొంతుకను వినిపించడానికి ఉద్దేశించింది. ఈ రంగంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తు న్నప్పటికీ రైతులు అనే గుర్తింపు లేక మహిళలు ప్రభుత్వానికీ, వ్యవసాయ విధానాలకూ దూరంగానే ఉండిపోతున్నారు. ఇదే ధోరణి సమాజంలోనూ, మీడియాలోను కూడా ప్రతిఫలిస్తున్నది. మహిళలు ఇంటిలో, కుటుంబ భూమిలో చేస్తున్న వేతనాలు లేని పనిని అధికారిక గణాంకాలు 'శ్రమ'గా గుర్తించటంలేదు. ఈ రోజున దేశ వ్యవసాయ రంగంలో మహిళలు పేరు లేని ముఖాలుగా మారిపోయారు. ఈ నేపథ్యంలో 'మహిళలు ఉద్యమంలో పాల్గొనాల్సిన అవసరం లేదు, వాళ్ళు ఇళ్లకు వెళ్ళిపోవాలి' అని చెప్పే హక్కు, అధికారం సుప్రీంకోర్టుకు లేదు. మహిళల రక్షణ కోసమే ఈ వ్యాఖ్యలు చేశామని ప్రధాన న్యాయమూర్తి తన వ్యాఖ్యలను సమర్థించుకునే ప్రయత్నం చేసినప్పటికీ, వారి సమస్యలను పరిష్కరించటానికి ఎటువంటి ప్రయత్నం చేయకుండా రక్షణ గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంటుంది. నిరసన తెలిపే హక్కు మహిళలకు పౌరులుగా రాజ్యాంగం కల్పించింది, రైతులుగా ఆ హక్కును వారే సాధించుకున్నారు, దీనిని కాదనే అధికారం సుప్రీంకోర్టుకు కూడా లేదు. మహిళా రైతుల పోరాటం కొత్త సాగుచట్టాలకు వ్యతిరేకంగా, కనీస మద్దతు ధరల చట్టబద్ధత కోసమే కాకుండా మరింత ముందుకెళ్లి తాము రైతులుగా గుర్తింపు పొందే వరకు, వనరులపై హక్కులు సాధించే వరకు కొనసాగుతుంది.

## జీవించె పోరాటంలో అమ్మ ఓడిపోలేదు.. పరిస్థితులను చూసి, పారిపో లేదు..

# అమ్మ అలసిపోయి.. అక్కడే ఆగిపోయింది

అమ్మ మరణించేనాటికి నన్ను గుర్తుపట్టి, నా పేరును చక్కగా ఉచ్ఛరిస్తూ, పిలిచిన ఈ అమ్మకు ముందుగా,నేను సభాముఖంగా పాదాభివందనం చేస్తున్నాను.అమ్మ మరణించిన వార్త తెలియగానే అమ్మ భౌతికకాయాన్ని చింతకుంటలో సతీ సమేతంగా నేను సందర్శించుకున్నాను. అదె నా అదృష్టంగా భావించాను. అమ్మా బంధం అనుబంధం నన్ను ఎంతో ఆవేదనకు గురి చేసింది. క్షణం ఆగకుండా అమ్మ భౌతిక కాయాన్ని దర్శించి ప్రణ మిల్లాను. వీడ్కోలు చెప్పాను.ఆరోజు ఏదో కోల్పోయినట్లు,నేను తప్పు చేసాననె అపరాధ భావం నన్ను వెంటాడింది.అదే రామలక్ష్మణ పల్లెకు నేను రాక పోవడం. అమ్మ అంతిమయాత్రలో నేను ఉండకపోవడం. అక్కడ ఇక్కడ అమ్మను స్వయంగా నాచేతితో తాకలేక పోవడం,అమ్మ దహన సంస్కారణలను దగ్గర ఉండి చూడలేని వెలితి భావం నా మెదడును తొలుస్తూనే ఉంది. ఇవి నాకు పదే పదే గుర్తుకు వస్తున్నాయి. అందుకు నేనెంతో చింతిస్తున్నాను. నన్ను క్షమించమని ఆ కుటుంబాన్ని వేడుకొంటున్నాను.నా మిత్రున్ని కోరుకుంటున్నాను. ఇక అమ్మ కుటుంబ పరిచయం మాటలతో చెప్పలేను. ఎందుకు? 30 సంవత్సరాలు గడిచాయి. నా జ్ఞాపకశక్తి బలహీనపడింది. ఇప్పుడు నేను ఒంటరి వాడిని అయ్యాను. అనుభూతితో తాకలేను.నా తనువు కొంత స్పర్శను కోల్పోయి ఉంది.నేను ఇపుడు బ్రతికి ఉన్న శవాన్ని మాత్రమే.జీవం ఉంది కాని,శక్తిలేదు.ఇప్పటికిప్పుడు సమకూర్చుకునే సమయం కూడా నాకు లేదు. ఆ గడిచిన సమయం తిరిగి నాకు రాదు. కొత్తగా కాలాన్ని పొడిగించ లేను. ఇవి నా ముందున్న గడ్డు పరిస్థితులు.రాముడు లక్ష్మణుడు ఈ ఊరికి వచ్చినట్లుగా ఏలాంటి ఆధారాలు లేవు. ప్రజా ఉద్యమ నాయకులు, కార్యకర్తలు వచ్చినట్లు అనేక ఆధారాలు ఉన్నాయి. కానీ, ఈ ఊరును రామలక్ష్మణ పల్లె అనె పేరుతో ప్రజలు ముద్దుగా, పిలుచుకుంటారు.ఈ పల్లె మానేరు నది తీరం పక్కనే ఉంది. ఉత్తరం వాయువ్యం వైపు పదిర, దక్షిణం ఆగ్నేయం వైపు రామలక్ష్మణ పల్లె, అను రెండు గ్రామాలు ఆవిర్భవించాయి. రెండు గ్రామాలను చీల్చుతూ మధ్యలో మానేరు ప్రవాహం పొంగి పొర్లుతూ ఉంటుంది. పచ్చని పంట పొలాలు, ఎత్తయిన గుట్టలు నదీ తీరం వెంట ఉన్నాయి. ఆహ్లాదకరమైన చెట్ల పొదలు , ఎత్తైన వృక్షాలతో పరుచుకొని భూభాగం ఉంది. జంతువులకు, పక్షులకు క్రిమి కీటకాలకె కాదు ప్రజా ఉద్యమ రహస్య కార్యకర్తలకు తమ శత్రువు కంటిలో పడకుండా తలదాచుకునే అంతా అనువైన వసతి , ప్రజలు ఈ ప్రాంతంలో ఉన్నారు. ఆ నాడ రామలక్ష్మణ పల్లె జనాభా 100 కి మించి లేదు. ఇపుడు 300 వరకు పెరిగింది. కాబట్టి ఆనాడు ఈ ఊరు ఉద్యమ స్థావర ప్రాంతం మైంది. పోలీసు దాడులకు గురైంది కూడా. ఇక నా చిన్నతనంలో ఈ పల్లె మీదుగా నడుస్తూ ఆవునూరులో విద్యను అభ్యసించే వాడిని. అప్పుడు మా సొంత గ్రామం పదిరగా ఉండెను. తొలుత ఈ ఊరికి చెందిన గుంటి రమేష్ ఆ తర్వాత వాళ్ళ బావ రాజన్న, సిద్ధ రెడ్డి, వెంకట రెడ్డి పరిచయాలతో పాటు , పదిరలోని చాకలి లచ్చుమ్మ ,వెంకటయ్య , ముత్తయ్య బతుకొచ్చిన బాల్ రెడ్డి, హరిదాస్ నగర్ లో చిన్నన్న , చంద్ర గౌడ్ లాంటి వారితో ఈ సందర్భంగా పరిచయాలు ఏర్పడినవి. ఆ రోజులలో ఈ వ్యక్తుల దగ్గరకు కామ్రేడ్ నటరాజం(బుచ్చన్న) ఇతర రహస్య కార్యకర్తలు వచ్చిపోతూ ఉండేవారు. ఈ బిసి సామాజిక వర్గాల ఇండ్లల్లో కూర్చుండి రాత్రిళ్లు పోస్టర్లు వ్రాసి గోడలకు అతికించే వాళ్ళం. వీలైనప్పుడు అక్కడే తిని అక్కడే పడుకునే వాళ్ళం. ఆ రోజుల్లో కులమత భేధాలను పాటించ లేదు. పార్టీ జీవితం పార్టీ ఆలోచన తప్ప మరియేమి ఉండకపోయేది.ఈలాంటి పరిస్థితులను ఆస్వాదించి, నేను కూడా ఉద్యమ బాట పట్టాను. దీనికి పూర్వమే మంకు శివరాం (ధర్మారం) ద్వారా గొట్ట రఘుపతి అలియాస్ కిరణ్ కోనరావుపేట నివాసి, సత్యం మలకపేట నివాసి గారితో 1984లో నేను ధర్మారం లో చదువుతున్నప్పుడు పరిచయాలు ఉన్నాయి. ఆ రోజుల్లో వీళ్లిద్దరు కూడా ఎం.ఎల్ పార్టీకి ఆ ఏరియా రహస్య కార్యకర్తలు 1985లో కొండాపురం బూటకపు ఎన్ కౌంటర్ లో మరణించారు. తర్వాత విద్యాభ్యాసం కోసం 1985లో ఆవునూరు బడిలో కి ప్రవేశించాను. మా ఊరికి దగ్గర అయ్యాను. పదిర నుండి ఆవునూరు బడికి వెల్లె క్రమంలో రామలక్ష్మణ పల్లె నుండె వెళ్ళాలి. ఈ పల్లెలో ఈ అవునూర్ బడిలో రమేష్ తో పాటు అంకణి భాణు(తుర్కపల్లె) , మునిగే మల్లయ్య (అగ్రహారం), ఖానాపూర్ లక్ష్మణ్ (దుమాల) భాబన్న(రాజ న్నపేట) ఎంతో మంది విద్యార్థులతో నాకు పరిచయాలు ఏర్పడి నాయి. బడికి వస్తూ పోతూ ఉన్న క్రమంలో అమ్మ ఇంటిలో సేదతీరే వాడిని. రమేష్ నేను పార్టీ పాటలు పాడుకుంటూ, కబుర్లతో ఆనందించే వాళ్ళం. ఆ విధంగా నా పరిచయం మొదలైంది. ఆ తర్వాత రమేష్ ద్వార నటరాజంను, జె.వి చలపతిరావును, శివన్నను, చెట్కూర్ నారాయణను , దుమాల ముత్తన్నను , రిక్కల సహదేవరెడ్డిని, బడే స్వామిదాసు ,కూర దేవేందర్ లను కూడా ఇతని పరిచయం ద్వారానే చూడగలిగాను.1987 లో పిడిఎస్ యు జిల్లా మహాసభలో కోశాధికారి బాధ్యతలకు ఎంపిక అయ్యాను.1990 నాటికి నేను పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలను నిర్వహించ గలిగాను. అమ్మ ఇల్లు , అమ్మ చొరవ అమ్మ ఊరు కీలక పాత్ర పోషించింది. ఉద్యమ భాటకు దారులు చూపింది.గత కొంత కాలంగా వృద్ధాప్యం, అనారోగ్యం, అచేతన స్థితిలో ఉంటూ..తేది 7/1/2021 రోజున వేకువజామున 5 గం॥ప్రాంతంలో గుంటి రాజవ్వ(95 సం.) కన్నుమూసింది. ఈరోజు అమ్మ అ మన నుండి భౌతికంగా దూరమైన రోజు. అమ్మ మరణం వార్త రక్త సంబంధీకులకు, కుల బంధువులకు కంట తడిని పెట్టించింది. అమ్మ చేత తిన్న వాళ్ళు, అమ్మతో లబ్ధి పొందిన వాళ్లు, అమ్మ సేవల్ని అందుకొన్న వాళ్ళు అమ్మ చివరి అంతిమయాత్రలో పాల్గొనే అవకాశం అంది రాలేదు. ఎందుకు? ఆరోజు ప్రకృతి మనకు సహకరించలేదు.వర్షాభావంతో పరిసరప్రాంతాలు తడిసి ముద్దగా మారినాయి. అందువల్ల అందరికీ సమాచారం అందలేక పోయింది.ఇది ఎంతో బాధాకరం.అమ్మ రుణాన్ని తీర్చుకోనె ఓదార్పులో భాగంగా కుటుంబాన్ని పలకరించాలనె నిశ్చయంలో ఈ సంస్మరణ సభను జరపాలని భావించాం. అందులో సంస్మరణ కమిటీ నిర్వాహకుడిగా చేరిపోయాను .ఈ సందర్భంగా అమ్మ కు వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పించాలి. అమ్మకు హృదయపూర్వకంగా జేజేలు తెలియజేయాలి. రామాయణం అనే కావ్యంలో ఆకలితో ఉన్న రాముడికి శబరి మాత నోట కరిచి రుచి చూసిన యెంగిలి పండ్లను తినిపించి ఆకలిని తీర్చి తన భక్తిని ప్రకటించుకున్నట్లు , రామాయణ కావ్యం తెలియజేసింది. అది ఒక కట్టు కథ .రామ లక్ష్మణపల్లే అనె "కు" గ్రామంలోకి 1980 లో కామ్రేడ్ నటరాజం, ముదాం రాములు ,జెవి చలపతిరావు, ఇంకా ఎందరో ప్రముఖులు, ఇంకా ఎందరో అమరులు తోలిసారిగా పాదంమోపిన పల్లె, ఆ పల్లెలో గుంటి రాజవ్వ ఇల్లే ముఖ్యమైన సెల్టర్. ఆ లాంటి పోరాట బిడ్డలకు అన్నం పెట్టి, ఆదరించి , రక్షణ కల్పించిన ఎట్టి పనుల ఈ మట్టి తల్లి తన విప్లవ దేశ భక్తిని ప్రకటించుకుంది. అప్పటినుండి ఇప్పటివరకు అనగా! అమ్మ మరణించే వరకి విప్లవ అభిమానె. ఆ రోజుల్లో కామ్రేడ్ నటరాజం, జేవి చలపతిరావు, ముదాం రాముల తదితరుల పోరాట ప్రభావం తో గుంటి రమేష్ విద్యార్థి ఉద్యమం లోకి అడుగు పెట్టాడు. అప్పుడే ముఖ్య మిలిటెంట్ గా ఉంటూ, పార్టీకి సేవలందిస్తూ కష్టపడి ఇష్టంతో చదువుకుంటున్న కాలమది. ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో పోలీసులు కామ్రేడ్ నట్ట రాజం ను నారాయణపురం లో పట్టుకుని ధారుణంగా కాల్చి చంపారు. కొంతమంది ముఖ్యులపైన, ప్రజల పైన ,నిర్బంధం పెరిగింది. కార్యకర్తల వేట మొదలైంది.ఆ ముఖ్యులలో ప్రముకుడె గుంటి రమేష్ .ఆనాడు పార్టీ పిలుపులో భాగంగా చదువుకు స్వస్తి పలికి ఎం.యల్ పార్టీలో చేరిపోయాడు. మొదట అజ్ఞాత కార్యకర్తగా ఉంటూ కీలక పాత్రను పోషించాడు, తర్వాత జనశక్తి పార్టీకి కరీంనగర్ జోనల్ కమిటీ కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యుడిగా కొనసాగినాడు. కొడుకును పట్టివ్వు మని, లేదా? లొంగి పోయే విధంగా చేయుమని అమ్మను పోలీసులు బెదిరించారు కొట్టారు. అమ్మ మనసు అదరి పోలేదు .బెదరిపోలేదు . అమ్మ తలవంచలేదు. కొంతకాలం తర్వాత వెన్నుపూస ఆపరేషన్ వల్ల రమేష్ అనారోగ్యానికి గురైనాడు. పార్టీ సూచన,సలహా మేరకే గౌరవప్రదంగా, అత్యున్నతమైన న్యాయస్థానానికి సరెండర్ అయ్యాడు. తన శక్తి మేరకు ఉద్యమానికి సహకరిస్తూ వచ్చాడు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించాడు. పోలీసు నిర్బంధం అరెస్టులు దాడులు రాజ్యహింస పెచ్చ రిల్లిన ఆ కాలంలో అనగా! 1998 లో జరిగిన కరీంనగర్ పార్లమెంటు ఎన్నికలకు పార్లమెంట్ సభ్యుడిగా ఆనాడు జనశక్తి పార్టీ బలపరిచిన అభ్యర్థిగా గుంటి రమేష్ పోటీలో నిలిచాడు. .ఈ రమేష్ అనె వ్యక్తి ఎవరో కాదు , రామలక్ష్మణ పల్లే నివాసి, గుంటి రాజవ్వ కుమారుడే అన్న విషయం ప్రజలు మర్చిపోకూడదు. ఆనాడు రాజవ్వ ఆ రహస్య పార్టీ నాయకులకు కార్యకర్తలకు అన్నం పెట్టకపోతే, వారిని ఆదరించకపోతే ఆ పల్లెకు ఈ ఇల్లుకు విప్లవ చరిత్ర ఉండేది కాదు.నాటి నుండి నేటి వరకు విప్లవ నిబద్ధత, త్యాగనిరతి , ప్రజల కోసం పని చేయాలనె ఆరాటం పుష్కలంగా ఉండటం వల్లే ఇది సాధ్యపడింది. తర్వాత పరిణామక్రమం లో కొన్ని పరిస్థితుల దృష్ట్యా గుంటి రమేష్ 2013 లో సిపిఐ పార్టీలో చేరి పోవడం జరిగింది. ప్రస్తుతం గుంటి రమేష్ కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాజన్న సిరిసిల్ల జిల్లా కు కార్యదర్శిగా పని చేయడం గమనార్హం. ఇలాంటి విప్లవ చరిత్ర కలిగిన ఈ కుటుంబం గురించి ఎంతెంతో మరెంతో తెలుసుకోవలసిన అవసరం ఉంది. చరిత్రకు దొరకని , రాయని కొన్ని, సాక్షాలు , మనం ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. పార్టీకి రాజవ్వ చేసిన సేవలు, త్యాగం వృధా కాలేదు.హృదయమనే కావ్యం లోనె తరచి చూసుకోవాలి.తెరచి చదువుకోవాలి. ప్రత్యేకంగా ఎక్కడ ఏ గ్రంథంలో రాయబడలేదు. చెప్పుకునే సందర్భం ఎప్పుడు రాలేదు. 1980 లో కోరుట్ల లో అక్రమంగా అరెస్టుకు గురైన జెవి చలపతిరావును విడుదల చేయాలని, పదిర, వెంకటాపురం, ఆవునూరు, గూడెం, కొండాపురం, రామలక్ష్మణ పల్లె నుండి జనాలు తండోపతండాలుగా వెళ్లి , సిరిసిల్లలో చేపట్టిన నిర్బంధ వ్యతిరేక ఆందోళనలో బాగమయ్యారు. అందోలన చేపట్టిన రైతుకూలీ ప్రజల పై పోలీసులు విరుచుకుపడినారు.ఆ ఆందోళన ఊరేగింపు పై కాల్పులు జరిపారు. ఆ కాల్పుల్లో జక్కుల ఎల్లన్న అక్కడికక్కడే మరణించాడు.(ఆవునూరు గ్రామ నివాసి) డజన్ మందికి పైగ శత గాత్రులయ్యారు. వందల సంఖ్యలో ప్రజలు అరెస్టుకు గురయ్యారు. ఈ విషయం ధావనంలా ఆ ఊరు ఈ ఊరు వ్యాపించి, రామ లక్షల పల్లెకు చేరింది. ఆనాడు ఈ ఊరు ఈ ఇల్లు విప్లవ వ్యూహరచనకు , నిర్దిష్ట కర్తవ్యం జోడింపుకు ముఖ్యమైన సెల్టరని గర్వంగా చెప్పుకోవాలి. 1985 లో కొండాపురం(కొనరావు పేట మండలం కరీంనగర్ జిల్లా) బూటకపు ఎన్ కౌంటర్ హత్యాకాండ ఘటన నుండి మొదలుకొని , వరంగల్లులోని దేవుని గుట్ట అడవుల వరకు ఈ ఊరికి ఈ కుటుంబానికి ఉద్యమ సంబంధం ఉంది. 2001లో వరంగల్ జిల్లాలో ములుగులోని దేవుని గుట్ట అడవుల్లో జరిగిన భారి ఎన్ కౌంటర్ హత్యాకాండలో మెండె రాజేశ్వరి అలియాస్ రజిత అమరు రాలైంది.ఈ రాజేశ్వరి ( రజిత) రామలక్ష్మణ పల్లె కు చెందిన పేదింటి బిడ్డే.ఈ కుటుంబంలో సీనియర్ మిలిటెంట్



గుంటి రాజవ్వ

గుంటి రాజయ్య అనే కామ్రేడ్ కూడా అనారోగ్యంతో అమరుడయ్యాడు. వీరి ప్రభావంతో ఈ ఊరికి చెందిన బోయని శంకరయ్య అనే కామ్రేడ్ ను ఎక్కడో పట్టుకొని, గూడెం కొండాపురం పరిసర ప్రాంతంలోను, బండి సత్యమును సిరిసిల్లలో పట్టుకొని నిముచ్చర్ల ఊరి సరిహద్దులోను గోపన్న గారి లక్ష్మి అలియస్ అరుణను (భీమన్న భార్య) హైదరాబాద్ లో పట్టుకొని, గంభీరావుపేట మండలంలోని నాగం పేట ఊరిలో పోలిసులు కాల్చిచంపినారు.నక్క జ్యోతిని నూకలమర్రిలో ఆమె తలదాచుకున్న ఇల్లును కాల్పులతో చుట్టుముట్టి ఆ ఇంటికి నిప్పు పెట్టి సజీవదహనం చేశారు. ఆమెతో పాటు మరికొంతమంది కామ్రేడ్స్ అమరులైనారు.ఈలా ఈ ఊరుకు పోరాట చరిత్ర ఉంది. తిరగబడిన వారసత్వం ఉంది.ఇలా అమరులైన ఎంతో మందికి అమ్మా సుపరిచితమే. అమ్మ అప్పుడు, ఇప్పుడు(మరణించేనాటికి) సాధారణ కూలి జీవితమే తప్ప హోవ భావాల అట్టహాస మైన జీవితమే కాదు. అమ్మ బంగారు నగలతో తులతూగనె లేదు. దొడ్డు బట్ట దోసెడు అంబలితో కాలం యెల్లా దీసింది . నిర్బంధం ఒకవైపు, పేదరికం మరోవైపు రెండింటిని అనుభవిస్తూ పార్టీకి సేవలందించిన ఘనత గుంటి రాజవ్వది. ఎట్టి పనులు, మట్టి పనులు చేసస్తూ ఊరిలోని సబ్బండ కులాలవారితో గౌరవ మర్యాదలను అందు కున్న పేదింటి తల్లి. పండగలు పబ్బాలు, చావులు పెళ్లిళ్ల సందర్భంలో ఆహారాన్ని, ఇతరాత్ర వస్తువులను సేకరించి తమ పిల్లలను పోషించుకున్న అంటరాన్ని తల్లి. నక్సల్స్ ఉద్యమంలో కుమారుడు ప్రముఖుడై ఉన్నప్పుడు కూడ, పార్టీ పేరు , కొడుకు పలుకుబడిని ఎప్పుడు వాడుకోలేని నిస్వార్థ జీవి. రెండు కాళ్లు చేతులు తప్ప ఏలాంటి ఆస్తిపాస్తులు లేని గుంటి రాజవ్వ కరువు కాటకాలను సహితం ఎదుర్కొని నిలబడింది.ఎప్పుడు బెదిరిపోలేదు. దత్తపుత్రుడు తన సొంత , బిడ్డ మరణించిన నిబ్బరం కోల్పోలేదు. ఎంతో ధైర్యసాహసాలను ప్రకటించి జీవించిన ఈ తల్లి మరణం ఎంతో ఆదర్శవంతమైనది.అమ్మ చేత తిన్న వాళ్ళు, అమ్మ రక్షణను పొందిన వాళ్ళు. ఎందరో భూటకపు ఎన్కొంటర్లో మరణించారు. గుంటి రాజవ్వతో పాటు గొప్ప గొప్ప తల్లులు నక్సల్స్ ఉద్యమానికి సేవలందించిన వారు కూడ ఈ జిల్లాలో మరెందరో అమరులయ్యారు. వెలుగులోకి రాని జీవితాలు ఎన్నో ఉన్నాయి . వాళ్లందరికీ పేరుపేరునా విప్లవ జోహార్లు అర్పిస్తున్నాను. గుంటి రాజవ్వ అమరహై. గుంటి రాజవ్వకు జోహార్లు. గుంటి రాజవ్వకు నా కన్నీటి వీడ్కోలు.

**గడ్డం దేవదాసు**
**అంబేద్కర్ వాది.**
**కరీంనగర్.**

# చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి

## మాజీ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కుమారుడు రినీష్ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 16 ( ప్రజాపాలన ): చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని మాజీ మంత్రి ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి కుమారుడు రినీష్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఆవరణలో పట్నం రాజేందర్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను మాజీ మంత్రి ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి కుమారుడు రినీష్ రెడ్డి జిల్లా పశు గణాభివృద్ధి శాఖ చైర్మన్ నారాయణ రెడ్డి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడలలో ఓటమిని అంగీకరించి క్రీడల్లో ముందుకు సాగాలని సూచించారు. ఆస్ట్రేలియా టెస్ట్ లాగా ఆడకుండా ఇండియా జట్టు క్రికెట్ ఆడినట్లు పద్ధతిగా క్రికెట్ ఆడాలని విజ్ఞప్తి చేశారు. పట్టణం, గ్రామీణ ప్రాంతాలలోని యువత ప్రతిభను గుర్తించేందుకే రాజేందర్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పట్నం రాజేందర్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ లో 54 జట్టు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ సొసైటీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల ఫోరం సంఘం అధ్యక్షుడు వెంకటేష్ చారి, స్థానిక ఎంపీటీసీ అంబరయ్య, పెద్దేముల్ మండల్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బల్వంత్ రెడ్డి పెద్దేముల్ మండల్ ఎంపీటీసీల ఫోరం సంఘం అధ్యక్షుడు ధరమ్ సింగ్, ఎంపిటిసి శ్రీనివాస్, సర్పంచులు జనార్ధన్ రెడ్డి, వీరన్న, చంద్రయ్య, మాజీ సర్పంచ్ కిషన్ రావు, తాండూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు డివై. నర్సింలు, నేతలు మహిపాల్ రెడ్డి, సంజీవరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, పట్నం రాజేందర్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ డివై.



అరుణ్, పర్యాద అరుణ్, చిన్న, ఆదర్శ రెడ్డి, క్రీడాకారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కోవిడ్ 19 వ్యాక్సినేషన్ ప్రారంభం

### జిల్లా కలెక్టర్ పౌసుమి బసు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 16 ( ప్రజాపాలన ) : ఈరోజు నుండి ప్రారంభం కానున్న కోవిడ్ వ్యాక్సినేషన్ ఏర్పాట్లను పరిగి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో జిల్లా కలెక్టర్ పౌసుమి బసు పరిశీలించారు. వాక్సినేషన్, వెయిటింగ్, అబ్సర్వేషన్ రూంలను పరిశీలించారు. వాక్సినేషన్ కొరకు వచ్చిన వైద్య సిబ్బందిని వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వైద్య అధికారులతో మాట్లాడుతూ అత్యవసర సేవల కోసం అంబులెన్సుల ఏర్పాట్లపై తెలుసుకున్నారు. ఆన్ లైన్ ప్రక్రియను పరిశీలించి, వాక్సినేషన్ తర్వాత పేషెంట్ ను అరగంట అబ్సర్వేషన్లో ఉంచాలని డాక్టర్ లకు ఆదేశించారు. ఇట్టి పనులలో నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటు డిఎం అండ్ హెచ్ఒ దేవరాజ్, పరిగి ఆసుపత్రి సూపరింటెండెంట్ సత్యనారాయణ, డాక్టర్ గౌసొద్దిన్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరు పేదలకు కొండంత అండ సిఎంఆర్ఎఫ్

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 16 ( ప్రజాపాలన ) : నిరుపేదలకు కొండంత అండ సిఎంఆర్ఎఫ్ అని ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మున్సిపల్ పరిధిలోని 27 వ వార్డుకు చెందిన సనా ఫర్వీన్ కు 26,000, షన్నుకు 22,000, 3వ వార్డుకు చెందిన నుస్రత్ బేగంకు 20,000, 23వ వార్డుకు చెందిన రజనికి 56,000, విజయనిర్మలకు 16,000, 31వ వార్డుకు చెందిన శారదకు 40,000 రూపాయల చొప్పున మొత్తం 1,80,000 రూపాయల చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మునిసిపల్ ఛైర్పర్సన్ మంజుల రమేష్, పిఏసిఎస్ ఛైర్మెన్ ముత్యంరెడ్డి, కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, సురేష్, సురేష్ గౌడ్, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ చిగుల్లపల్లి రమేష్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డమీది పాండు ముదిరాజ్, కో ఆప్షన్ మెంబర్లు అప్జల్ షకీల్, రాజమల్లయ్య, నాయకులు రాజ్ కుమార్, బషీర్, రాజేందర్ గౌడ్, మల్లికార్జున్, సుభాన్ రెడ్డి, ముర్తుజ్ అలీ, ఎన్నేపల్లి షఫీ, సిద్దిక్, బిఆర్ హరితేజ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ యాదయ్యకు టీకా ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 16 ( ప్రజాపాలన ) : వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో కోవిడ్ వాక్సినేషన్ కేంద్రాన్ని జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్ లు ప్రారంభించారు. మొదటగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ యాదయ్య కు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కోవిడ్ వాక్సిన్ ఇంజెక్షన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈరోజు సాయంత్రం 4.00 గంటల వరకు వాక్సినేషన్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. వాక్సిన్ వేసుకున్న వారు అధైర్య పడొద్దన్నారు. విడతల వారీగా ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరికి వాక్సినేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్యుడైన ఎమ్మెల్యే తనే స్వయంగా ఆసుపత్రి సుపెరిండెంట్ యాదయ్యకు మొదటి టీకా వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో మొదటగా వికారాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్సిన్ వేయటం జరుగిందన్నారు. శిక్షణ పొందిన వైద్యుల సమక్షంలో వాక్సిన్ ఇవ్వటం జరుగుతుందని పేర్కొన్నారు. అందరూ నిర్భయంగా వాక్సిన్ తీసుకోవాలని భరోసా ఇచ్చారు. వాక్సిన్ వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవని ప్రజలు అపోహాలు, భయాందోళనలకు గురికావద్దని తెలిపారు. తొలి దశలో వైద్య ఆరోగ్య సిబ్బందికి, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలకు, మున్సిపల్ సిబ్బందికి, పోలీస్ శాఖ వారికి వాక్సిన్ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాక్సిన్ తీసుకుని కరోనా మహమ్మారిని శాశ్వతంగా నిర్మూలించటానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్



పౌసుమి బసు, మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్, వికారాబాద్ ఎంపిపి కామిడి చంద్రకళ, పిఏసిఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి, జడ్పి సిఈఓ ఉషా, డిఎం అండ్ హెచ్ఒ సుధాకర్ షిండే, డాక్టర్ అరవింద్ కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ యాదయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్ కుమార్, కౌన్సిలర్ అనంత్ రెడ్డి, డిడబ్ల్యుఒ లలితా కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ సురక్షితంగా ఉండాలి

### అందుకే వ్యాక్సినేషన్
### జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 16, ప్రజాపాలన :ప్రతి ఒక్కరు సురక్షితంగా ఉండేందుకు కొవిడ్-19 వ్యాక్సినేషన్ చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీ, శాసన మండలి సభ్యులు పురాణం సతీష్, మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాఎఎ నీరజతో కలిసి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అందరు సురక్షితంగా ఉండేందుకు వ్యాక్సిన్ తీసుకున్న తరువాత కూడా కొవిడ్ కు సంబంధించిన ఐదు సూత్రాలు తప్పక పాటించాలని తెలిపారు. సరైన రీతిలో మాస్కులను ధరించాలని, సబ్బుతో చేతులను తరుచూ శు భ్రపర్చుకోవాలని, తప్పనిసరిగా సామాజిక దూరం పాటించాలని తెలిపారు.

కొవిడ్ లక్షణం ఏ మాత్రం కనిపించినా వెంటనే కొవిడ్ పరీక్ష చేయించుకోవడంతో పాటు స్వీయ నిర్బంధం (ఐసోలేషన్)లోకి వెళ్ళాలని తెలిపారు. వ్యాక్సినేషన్ కొరకు ప్రభుత్వంచే జారీ చేయబడిన గుర్తింపు కార్డు తీసుకురావాలని, వ్యాక్సిన్ వేసిన తరువాత 30 ని?ల పాటు వేచి ఉండాలని, సంపూర్ణ రక్షణ కొరకు నిర్దిష్ట వ్యవధిలో రెండు మోతాదులు తీసుకోవాలని తెలిపారు. వ్యాక్సినేషన్లో భాగంగా మంచిర్యాలలో 30 మందికి, నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 30 మందికి వ్యాక్సిన్ అందించడం జరిగిందని తెలిపారు. అంతకు ముందు ప్రత్యేక ప్రసార మాధ్యమం ద్వారా దేశ ప్రధాని సందేశాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు అరవింద్, మున్సిపల్ కమీషనర్ స్వరూపారాణి, వైద్యాధికారి డాఎఎ ఫయాజ్ ఖాన్, వార్డు కౌన్సిలర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక సేవకులకు అవార్డుల ప్రధానం

జగిత్యాల, జనవరి 16 (ప్రజాపాలన): కోరుట్ల పట్టణంలోని శనివారం రోజున కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్లో సామజిక సేవకులకు మరియు కళారంగా నిష్ణతులకు యువ పురస్కార్ -2021 అవార్డులను మరియు బహుమతులను జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత కలెక్టర్ జి. రవి జిల్లా ఎస్పీ సింధూశర్మ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రధానం చేశారు.

## శిరస్త్రాణం ధరించాలని కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్



పాలేరు నేలకొండపల్లి జనవరి 16 ప్రజాపాలన : ఖమ్మం జిల్లా నేలకొండపల్లి లో హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ని కూసుమంచి సీఐ సతీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ వాడకం వల్ల ప్రమాదాల నుంచి రక్షించుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు.ప్రమాదాలు ఎప్పుడైనా జరగొచ్చని ఎవరి తప్పు లేకపోయినా ప్రమాదం జరుగుతుందని అందుకే తప్పని సరిగా హెల్మెట్ వాడాలన్నారుశరీరంలో ఎక్కడ దెబ్బ తగిలిన ప్రమాదం ఎక్కువగా ఉండదని తలకు దెబ్బ తగిలితే ప్రమాద స్థాయి ఎక్కువగా ఉంటుందని ఆయన చెప్పారు.ప్రాణం పోతే మన కుటుంబ సభ్యులు ఇబ్బందులకు గురవుతారని అందుకే బైక్ మీద వెళ్ళేటప్పుడు హెల్మెట్ ఉపయోగించలని సీఐ సతీష్ కోరారు. ఈ కార్యక్రమంలో లో నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్ జెర్రిపోతుల అంజని పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లో రాణించాలి:యస్ ఐ అశోక్ రెడ్డి



పాలేరు నేలకొండపల్లి జనవరి 15 ప్రజాపాలన :నేలకొండపల్లి విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యం కలిగిన వివిధ రంగాల్లో రాణించాలని నేలకొండపల్లి యస్ ఐ అశోక్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గౌతమ్ స్కూల్ నందు గత రెండు నెలలుగా మాస్టర్ మదు ఆధ్వర్యంలో టై క్వాండో (ఒక కొరియన్ యుద్ధ కళ) విద్యార్థుల కు శిక్షణ ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు పలు టెస్టులు నిర్వహించి అర్హులైన 20 మంది విద్యార్థులకు యెల్లో, గ్రీన్ బెల్ట్ లను యస్ ఐ చేతులు మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టై క్వాండో శిక్షకులు మాస్టర్ జె మదు, జాని లు మరియు స్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, నాగేందర్, గెల్లా జగన్ మోహన్ రావు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భూమి తగదాతో విసుగేత్తి ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడిన బాధితుడు...



జగిత్యాల, జనవరి 16 (ప్రజాపాలన): బీరుపూర్ మండలం కమ్మునూర్ గ్రామానికి చెందిన తోట నరేందర్ (36) జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆత్మహత్య యత్నానికి ప్రయత్నం చేయడంతో అక్కడ ఉన్న పోలీసు సిబ్బంది అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. గత కోన్ని సంవత్సరాల నుండి అన్నదమ్ముల భూమి తగదా తెగకపోవడంతో తనకు పట్టా భూమి కాగితాలు అన్ని ఉన్నప్పటికీ తనకు న్యాయం జరగకపోవడంతో ఆత్మాహత్య ప్రయత్నానికి పాల్పడ్డనని ఇకనైనా జిల్లా ఉన్నత అధికారులు తనకు న్యాయం చేయాలని బాధితుడు వాపోయాడు.

## కోటిలింగాల కొబ్బరికాయల టెండర్ వాయిదా



వెల్గటూర్, జనవరి 16 (ప్రజాపాలన) : వెల్గటూర్ మండలంలోని కొటిలింగాల కోటేశ్వరస్వామి దేవస్థానం లో 2021 ,22 సంవత్సర కాలానికి కొబ్బరికాయలు , పూజాసామాను విక్రయించుకొనుటకు కొబ్బరి ముక్కలు ప్రోగుచేసుకొనుటకు గాను శనివారం జరగవలసిన టెండరు ప్రక్రియ వాయిదాపడింది .ఇట్టి వేలంలో పాల్గొనడానికి దరఖాస్తులు రానందున ఇట్టి ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు ఆలయ ఈ ఓ మారుతిరావు ప్రకటించారు .తిరిగి ఈ వేలంలో పాల్గొనుటకు ఈ నెల 21 ,22 తేదీలలో దరఖాస్తులు చేసుకొవాలని ధరఖాస్తు చేసుకునేవారు వివరాల కు ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని ఈ ఓ మారుతీరావు తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు



సారంగాపూర్, జనవరి 16 (ప్రజాపాలన): సారంగాపూర్ మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో జె. పుల్లయ్య ఆధ్వర్యంలో వివిధ గ్రామాల కార్యదర్శులకు క్రేమాటోరియాస్ కంపోస్ట్ షేడ్స్ నర్సరీస్ జాబ్ కార్డ్స్ కొలతలు ఉపాధి హామీ పథకం కూలీలకు సరైన సమయంలో డబ్బులు చెల్లించడం తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు ప్రతి గ్రామంలో పారిశుధ్యం ఉపాధి హామీ పథకం అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ చూడాల్సిన బాధ్యత ప్రతి కార్యదర్శిపై ఉన్నదని ఎంపీడీఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శశికుమార్ ఏపీవో కార్యదర్శులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల ఏన్ ఆర్ ఐ పాలసీని వెంటనే అమలు చేయాలి:టీడీపీ



మహంకాళి రాజన్న నిజామాబాద్ పార్లమెంట్ కమిటీ తెలుగుయువత అధ్యక్షులు కోరుకంటి రాము పట్టణ అధ్యక్షులు కొండ శ్రీధర్ అధికార ప్రతినిధి పొట్టవత్తిని చక్రపాణి కార్యదర్శులు గుగ్గిళ్ల సత్యనారాయణ బుర్ర గిరిధర్ గౌడ్ గంధం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల, జనవరి 16 (ప్రజాపాలన): జగిత్యాల గల్ఫ్ కార్మికులకు ఎన్ఆర్ఐ పాలసీని వెంటనే అమలు చేయాలని ధోనాకినేని కృష్ణ చేస్తున్న పాదయాత్రకు తెలుగుదేశంపార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే ఎన్ఆర్ఐ పాలసీని తీసుకువచ్చి గల్ఫ్ కార్మికులను ఆదుకుంటామని సీఎం కేసీఆర్ చెప్పి మోసం చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో ఎన్ఆర్ఐ పాలసీకి 500 కోట్ల రూపాయలు కేటాయించి వారికీ ఎన్ఆర్ఐ భవన్ ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి అసెంబ్లీలో చట్టభద్రత కల్పించలని కోరారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అన్ని దేశాల ఎంబసీని మరియు క్యాన్సిలేట్ లో తెలంగాణ తెలుగు అధికారులను నియమించుటకు కృషిచేయాలని ప్రభుత్వన్నీ కోరారు. గల్ఫ్ కార్మికులు చనిపోతే పార్థివ దేహాలను ప్రభుత్వ ఖర్చులతో వెంటనే వారి స్వస్థలాలకు పంపే విధంగా కృషి చేయాలని మరణించిన కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలి అన్నారు. గల్ఫ్ ఏజెంట్ల కట్టడికి కఠినమైన చట్టం చేసి వారి మోసాలను అరికట్టాలని సీఎం కెసిఆర్ ను కోరారు. కేంద్ర ప్రభుత్వం కూడ ప్రవాస కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని ఎలాంటి అధ్యయనం చర్చలు లేకుండ గల్ఫ్ కార్మికులకు కనీస వేతనం తగ్గిస్తూ జారీచేసిన సర్క్యూలర్లను రద్దుచేసి పాత వేతనాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యదర్శి దయాల మల్లారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి

## చావ నారాయణ రావు తల్లికి నివాళులర్పించిన తుమ్మల



మధిర, జనవరి 16, ప్రజాపాలన : మధిరఖమ్మం 22 వ డివిజన్ కార్పొరేటర్ చావ నారాయణరావు గారి స్వగ్రామం తోరగుడి పాడు( నందిగామ మండలం కృష్ణ జిల్లా) లో ఆయన తల్లి గారైనా విమల గారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన మాజీ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు ఆయన తో పాటు మధిర మండల నాయకులు గుర్రం రామారావు గారు %టీం% నాయకులు చెరుకూరి నాగార్జున, మొండితోక సుధాకర్ రావు గారు.

## సబ్ జైల్ ను సందర్శించిన జడ్జి



మధిర, జనవరి 16, ప్రజాపాలన : మధిర జూనియర్ సివిల్ జడ్జి శ్రీ శ్రీకాంత్ గారు సబ్ జైల్ ను సందర్శించారు. జైల్లో ఉన్న ఖైదీలతో మాట్లాడి వాళ్ళ కేసు పురోగతి మరియు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖైదీలకు అందుతున్న ఆహార పదార్థాలు మరియు వసతులు సహితం పరిశీలించారు. అనంతరం జైలు అంతా కలియ తిరిగారు. గౌరవ జడ్జీగారు ఖైదీలకు అందుతున్న వసతులపై సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ శ్రీ యన్ ప్రభాకర్ రెడ్డి గారి తో పాటు కోర్టు సిబ్బంది , లీగల్ ఎయిడ్ అడ్వకేట్ రమేష్ , సతీష్ గారు మరియు జైలు సిబ్బంది పాల్గొన్నారు.





## కొండయ్యకు జాతీయ అవార్డ్ ప్రధానం

మధిర, జనవరి 16, ప్రజాపాలన : ప్రముఖ సామాజిక సేవకుడు జానపద మిమిక్రీ కళాకారుడు లంకా కొండయ్యకు నెల్లూరుకు చెందిన విశ్వంభర చారిటబుల ట్రస్ట్ వారిచే పొట్టిశ్రీరాములు జాతీయ ఉత్తమ సేవాఅవార్డ్ ప్రదానంచేయగా ఈ ప్రశంస పత్రాన్ని లింగాల కమలరాజ్ గారి చేతులమీదగా అందించారు. ఈ సందర్భంగా కమలరాజ్ మాట్లాడుతూ లాక్ డౌన్ మొదలు కొని ఇప్పటివరకు కరోనకష్టకాలంలో అనేక సేవా సహాయకార్య క్రమాలు చేపట్టినందుకు అవార్డు రావటం అభినందనీయం అన్నారు. అదే విధంగా కొండయ్య మాట్లాడుతూ తనసామాజిక కార్యక్రమాలు గుర్తించి అవార్డు ప్రధానంచేసిన సంస్థ ఫౌండర్ బీ చైర్మన్ తాళ్లూరి సువర్ణకుమారి గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లతజయకర్ వైస్ ఛైర్మన్ విద్యాలతవెంకటరెడ్డి ఎంపీపీ లలిత వెంకయ్య మరియు చిత్తారి నాగేశ్వరరావు మునిసిపల్ వార్డు మెంబర్స్ %ు=ా% కార్యకర్తలు మధిర ప్రాంత ప్రముఖులు అభినందించారుచైర్మన్.

## తలసాని శ్రీనివాస్ యాదవ్ దిష్టిబొమ్మ దహనం



మల్లాపూర్, జనవరి 16 ( ప్రజాపాలన ) :హైదరాబాదులోని కోకాపేటలో జరిగిన ముదిరాజ్ భవన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమాభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎక్కడ చేపలు ఉంటే అక్కడ ముదిరాజులు ఉండాలి, అని చేసిన వాఖ్యలు బెస్తా, గుండ్ల గంగపుత్రుల మనోభావాల ను దెబ్బతీసే విధంగా ఉన్నాయని గంగపుత్ర మల్లాపూర్ మండల అధ్యక్షులు న్యావనంది నడిపి నర్సయ్య అన్నారు. గంగపుత్రుల పై మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేసిన అనుచిత వాఖ్యలకు గానూ శనివారం మల్లాపూర్ కేంద్రంలో మండలంలోని అధిక సంఖ్యలో గంగపుత్రులు వెంకటేశ్వర ఆలయం నుండి ర్యాలీగా వచ్చి భరతమాత విగ్రహం వద్ద శ్రీనివాస్ యాదవ్ దిష్టి బొమ్మను దహనం చేసి తదనంతరం తహశీల్దార్ రమేష్ కు గంగపుత్రులు వినతిపత్రం అందజేశారు. బేషరతుగా మంత్రి గంగపుత్రులకు క్షమాపణ తెలపాలని అతను చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని లేనియెడల గంగపుత్ర ఉద్యమాన్ని మరింత తీవ్ర తరం చేస్తామని నడిపి నర్సయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కార్యదర్శి రుత్త నారాయణ మండల యూత్ అధ్యక్షుడు తోకల రాజు, ఎల్ల చిన్న దేవయ్య, జిల్లా డైరెక్టర్ కల్లెడ గంగాధర్, తోకల రవీందర్, దీపక్, ఎల్ల గంగాధర్, మండల గంగ పుత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 2021 క్యాలెండర్ ఆవిష్కరణ



మధిర, జనవరి 16, ప్రజాపాలన : సీనియర్ కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనంద రావు గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 2021 క్యాలెండర్ ఆవిష్కరణ మధిర స్థానిక రేణుకా చౌదరి గారి క్యాంపు కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనందరావు గారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్లను మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందజేయాలనే ఉద్దేశంతో 1000 క్యాలెండర్ ను ఈరోజు ఆవిష్కరించడం జరిగింది.

## జిల్లా కిషన్ సెల్ అధ్యక్షులుగా వాకిట సత్యం రెడ్డి



మల్లాపూర్, జనవరి 16 ( ప్రజాపాలన ): మల్లాపూర్ మండలం ముత్యంపెట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాకిట సత్యం రెడ్డికి జగిత్యాల జిల్లా కిషన్ సెల్ అధ్యక్షులుగా తెలంగాణ ప్రదేశ్ కిషాన్ కాంగ్రెస్ నుండి నియామక పత్రం రావడంతో సత్యంరెడ్డి ఆనందంతో జీవన్ రెడ్డి, అన్వేష్ రెడ్డి, నర్సింహారావు కు ధన్యవాదాలు తెలిపారు.

## మాటూర్, మర్లపాడు ఉన్నత పాఠశాలల విద్యార్థుల కు ఉచిత మాస్కుల పంపిణీ



మధిర, జనవరి 16, ప్రజాపాలన : Cipla ఫౌండేషన్ మరియు CSIR-IICT హైదరాబాద్ సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ లిడాక్టర్ %ూ%. శ్రీధర్‌లి వారి సౌజన్యంతో కరోనా వ్యాప్తి అరికట్టటం లో భాగంగా మాటూరు, మర్లపాడు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్‌లి గారి చేతుల మీదుగా మాస్క్ లను ఉచితంగా పంపిణీ చేయుడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ మధిర ప్రాంత నిర్వాహకులు సంక్రాంతి శ్రీనివాసరావు,మేడేపల్లి శ్రీనివాసరావులతో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డి సాయి కృష్ణమాచార్యులు, బి నాగరాజు, ఉపాధ్యాయులు కొలగాని ప్రసాదరావు, కంచి పోగు ఆదాము, %=దీ% శ్రీనివాస్, వేము రాములు, ఎండీ చాంద్ బేగం, రమాదేవి, సత్యం, రవికుమార్, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పై ఎదురెదురుగా ట్రాక్టర్ ద్విచక్రవాహనం ఢీకొనడంతో రైతుమృతి



గొల్లపల్లి, జనవరి16 (ప్రజాపాలన) : గొల్లపల్లి మండలం తిరుమలపురం (వీడీ) శుక్రవారంరోజున సాయంత్రం7:15 నిమిషాల సమయంలో రోడ్ పై ట్రాక్టర్ ద్విచక్ర వాహనం ఢీకొనడంతో బైన గంగయ్య అలియాస్ గంగారెడ్డి (42) అనే రైతుమృతి, అతనికి భార్య కొడుకు, కూతురు, తల్లి, ఉన్నారు.?స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గంగయ్య ఇంటి నుండి మెడికల్ షాపుకు మందులు తీసుకురావడానికి ద్విచక్ర వాహనం పై బయల్దేరారు దుకాణాలు సముదాయాల సమీపంలోనికి రాగానే రోడ్డుపై ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ వ్యవసాయ పనులు ముగించుకొని వస్తున్నా ట్రాక్టర్ వెనకాల ఉన్న జంబు బలంగా ద్విచక్ర వాహనంను ఢీకొనడంతో అతని ప్రక్కటెముకలకు బలంగా తగలడంతో రైతు అక్కడే కుప్పకూలి పోయాడని అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతిచెందాడని తెలిపారు.

## ప్రజలకు ప్రభుత్వనికి వారధులగా పాత్రికేయులు

### జెడ్పి చైర్పర్సన్ వసంత - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి







జగిత్యాల, జనవరి 16 (ప్రజాపాలన) :ప్రజలకు ప్రభుత్వనికి వారదులుగా పాత్రికేయులు పనిచేస్తున్నారని జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. శనివారం జగిత్యాలలో ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ పక్షాన ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను జెడ్పి చైర్ పర్సన్ ఎమ్మెల్సీలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ పాత్రికేయులు ఎంతో దిగా పనిచేస్తున్నారని అన్నారు. అభివృద్ధి సంక్షేమంలో ఉన్న లోటుపాట్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారమార్గం చూపాలని కోరారు. జర్నలిస్ట్ సమస్యల సాధన కోసం నావంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యూజేఏ రాష్ట్ర అధ్యక్షులు ఎద్దండి ముత్యపు రాజురెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కడకుంట్ల జగదీశ్వర్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి జగిత్యాల జిల్లా అధ్యక్షులు పెండెం మహేందర్ జిల్లా నాయకులు చింతకుంట సాయికుమార్ చెలిమెల మల్లేశం కళ్లెం శ్రీనివాస్ బోయినపెల్లి రమేష్ వెంకటస్వామి విజయ్ కుమార్ హరి తదితరులు పాల్గొన్నారు.







## కోవిడ్-19 వ్యాక్సినేషన్ కేంద్రం ప్రారంభం

జగిత్యాల, జనవరి 16 (ప్రజాపాలన):జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కోవిడ్-19 వ్యాక్సినేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రవి జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత తో కలిసి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీధర్ సుపరిండెంట్ సుదక్షిణ దేవి ఆర్ఎంఓ రామకృష్ణ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| తల్లనారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | కొల్చారం | 9912532909 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| టి. సురేష్‌చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| అన్వర్ బాషా | కుత్బుల్లాపూర్ | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |

## పైల్స్ వ్యాధికి హెూమియో వైద్యం



అర్శమొలలు, మొలలు, హెమరాయిడ్స్ ఇలా ఎన్ని పర్యాయ పదార్థాలున్నా ఎక్కువ మంది ఈ సమస్యను పైల్స్ అనే అంటారు. పైల్స్ సమస్య ఉన్న వారి బాధ నిజంగా వర్ణణాతీతం. మలద్వారంలో మొలల్లా పొడుచుకురావడం వల్ల విసర్జన సమయంలో తీవ్రమైన నొప్పి, మంట ఉంటాయి. ఆ బాగంలో సూదులు గుచ్చుకుంటున్నంత బాధ ఉంటుంది. వీరు ఒకచోట కూర్చోలేరు, నిలుచోలేరు. ఒక దశలో మొలలు చిట్లడం వల్ల రక్తస్రావం కూడా అవుతుంది. ఈ రక్తస్రావం ఎక్కువ కాలం కొనసాగితే రక్తహీనత (ఎనీమియా) రావడానికి అవకాశం ఉంది. పెద్దపేవు చివరి భాగాన్ని మలనాళం లేదా రెక్టం అంటారు. ఇక్కడ అధికంగా ఉండే రక్తనాళాల్లో వాపు ఏర్పడం వల్ల ఈ స్థితి ఏర్పడుతుంది. మొలలు పురీషనాళం వెలుపలి భాగంలో వస్తే ఎక్స్టర్నల్ హెమరాయిడ్స్ అనీ, లోపలి భాగంలో వస్తే ఇంటర్నల్ హెమరాయిడ్స్ అనీ అంటారు. ఈ స్థితిని మూలశంక అని కూడా పిలుస్తారు.

కారణాలేమిటి?

పైల్స్ రావ డానికి గల ప్రధాన కారణం మలబద్ధకం. విసర్జన సమయంలో ముక్కడం వల్ల మలద్వారంలోని కణజాలం వాపునకు గురవుతుంది. కొందరిలో దీర్ఘకాలిక విరేచనాల వల్ల కూడా ఈ సమస్య రావచ్చు. ప్రసవ సమయంలో గర్భస్థ శిశువు ఒత్తిడి మలద్వారం మీద అధికం కావడం వల్ల కూడా ఈ సమస్య తలెత్తవచ్చు. పురురషుల్లో ప్రోస్టేట్ గ్రంధిలో వాపు ఏర్పడటం వల్ల, మలనాళం లేదా పురీషనాళం మీద ఒత్తిడి పెరగడం వల్ల పైల్స్ సమస్య రావచ్చు. పొత్తి కడుపు లేదా పేగుల్లో కేన్సర్ సంబంధిత కణుతులు ఏర్పడటం వల్ల కూడా పైల్స్ రావచ్చు. కొందరిలో వంశానుగతంగానే వారి కుటుంబ వ్యక్తులకు మలనాళం దగ్గరి సిరలు బలహీనంగా ఉంటాయి. ఇదికూడా పైల్స్కు దారి తీయవచ్చు. అధికబరువు, స్థూలకాయం, కూడా ఒక దశ లో పైల్స్కు మూలం కావచ్చు. వీటితో పాటు పీచుపదార్థం లేని ఆహారం తీసుకోవడం వల్ల కూడా పైల్స్ సమస్య రావచ్చు.

హెమరాయిడ్లో దశలు.

మొదటి దశలో మొలలు, మలనాళంలో ఉంటూ బయటికి కనిపించవు. రెండవ దశలో హెమరాయిడ్లు మలనాళం గోడల వెలుపలికి చొచ్చుకుని వస్తాయి. అయితే పురీషద్వారం తెరుచుకుని ఉన్నప్పుడు వెలుపలికి వచ్చి మలద్వారం మూసుకోగానే లోపలికి వెళ్లిపోతాయి. మూడవ దశలో హెమరాయిడ్స్ వెలుపలికి వచ్చినా చేతితో నెట్టినప్పుడు లోనికి వెళ్లిపోతాయి. నాలుగవ దశలో ఏ రకంగానూ లోపలికి వెళ్లకుండా వెలుపలే వేళ్లాడుతూ ఉండిపోతాయి.

ఇవీ లక్షణాలు

హెమరాయిడ్స్ లోపలి భాగంలోనే ఉన్నప్పుడు ఏ లక్షణాలూ కనిపించవు. మలద్వారం తెరుచుకున్న.ప్పుడు మాత్రం మలద్వారం ద్వారా రక్తం వస్తుంది. మలద్వారం చుట్టూ దురద కూడా రావచ్చు. హెమరాయిడ్స్ మూడు నాలుగో దశకు చేరుకున్నప్పుడు తీవ్రమైన నొప్పితోపాటు చీము కూడా వస్తుంది.

నివారించలేమా?

ఆహారపు అలవాట్లను మార్చుకోవడం ద్వారా అంటే పీచుపదార్థం ఎక్కువగా ఉండే పండ్లు, కాయగూరలు, ఆకుకూరలు, తృణధాన్యాలతో పాటు నీరు ఎక్కువ గా తీసుకోవడం ద్వారా హెమరాయిడ్స్ సమస్యను చాలా వరకు నివారించవచ్చు. మాంసాహారం, పచ్చళ్లు, మసాలా పదార్థాలు తీసుకోకపోవడం మంచిది. తరుచూ సుఖ విరేచనాన్ని కలిగించే మదులను డాక్టర్ల సలహాలతో పాటించడం మేలు. ఆధునిక వైద్యులు ఈ సమస్యను పరిష్కరించడానికి శస్త్ర చికిత్స ఒక్కటే మార్గమని చెబుతుంటారు. వాస్తవానికి శస్త్ర చికిత్స శాశ్వత పరిష్కారం కానే కాదు. మలబద్ధకం కొనసాగుతున్నప్పుడు ఆ సమస్య మళ్లీ మళ్లీ తలెత్తుతూనే ఉంటుంది.

హెూమియో విశిష్టత

హెూమియో మందులతో మొదటి మూడు ద శల్లోని హెమరాయిడ్లను శస్త్ర చికిత్స లేకుండానే నయం చేయవచ్చు. ఈ దశల్లోనే ఉన్నప్పుడే హెూమియో చికిత్సలు తీసుకుంటే సమస్య ఆ నాలుగోదశ దాకా వెళ్లే అవకాశమే ఉండదు. బాధించే తక్షణ లక్షణాలను తగ్గించడంతో పాటు సమస్యను శాశ్వతంగా నయం చేసే వైద్య చికిత్సలు హెూమియోలో నిండుగా ఉన్నాయి. హెూమియో మందుల్లో ప్రత్యేకించి ఆస్కులస్ హిప్, ఆలోస్, హెమోయులస్, కోలింగ్ సానియా, నక్స్వామికా వంటివి చాలా సమర్థవంతంగా పనిచేస్తాయి. అయితే ఈ మందులను హెూమియో వైద్యుల పర్యవేక్షణలోనే తీసుకోవాలి.

## మైగ్రేన్ తలనొప్పి మటుమాయం



తరచుగా తలనొప్పి వస్తే అశ్రద్ధ చేయకూడదు. తలనొప్పి రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. రక్తపోటు వల్ల, మెదడులో కణుతుల వల్ల, రక్త నాళాల్లో రక్త ప్రసరణలో మార్పుల వల్ల, మానసిక ఒత్తిడి వల్ల, నిద్రలేమి వల్ల వచ్చే అవకాశం ఉంది. మగవారిలో రక్తపోటు, మానసిక ఒత్తిడి, మెదడులోని కణుతుల వల్ల తలనొప్పి వచ్చే అవకాశం ఉంది. మైగ్రేన్ తలనొప్పి స్త్రీలలో అధికంగా చూస్తుంటాము. ఈ తలనొప్పి చాలావరకు తలకు ఒక ప్రక్క భాగంలో వస్తుంది. వాంతులతో కూడిన తలనొప్పి ఉంటుంది. మైగ్రేన్ రావడానికి తలలోని రక్తనాళాలు ఒత్తిడికి లోనయి వాయడం వల్ల వస్తుంది.

పార్శ్వపు తలనొప్పికి కారణాలు :

పార్శ్వపు తలనొప్పికి ముఖ్య కారణం మానసిక ఆందోళన, మానసిక ఒత్తిడి కార ణం. అనవసరపు ఆలోచనలు, జరిగిపోయిన విషయాలను తరచుగా ఆలోచించడం వల్ల వస్తుంది.

డిప్రెషన్, నిద్రలేమి వల్ల వస్తుంది.

కొంతమందికి బయటికి వెళ్లినప్పుడు, సూర్యరశ్మి ద్వారా తలనొప్పి వస్తుంది.

అధికంగా ప్రయాణాలు చేయడం వల్ల వస్తుంది.

స్త్రీలలో హార్మోన్ల సమస్యలు ఏర్పడినప్పుడు వస్తుంది. రుతుచక్రం ముందుగా గాని, తర్వాత గాని వచ్చే అవకాశం ఉంటుంది. గర్భధారణ సమయంలో, స్త్రీలలో రుతుచక్రం ఆగిపోయినప్పుడు ఈ సమస్య తీవ్రంగా వచ్చే అవకాశం ఉంటుంది.కొన్ని రకాల మందులు వాడటం వల్ల – వాడినప్పుడు ఎక్కువగా వస్తుంది.

మైగ్రేన్ దశలు – లక్షణాలు

చాలా వరకు మైగ్రేన్ దానంతట అదే తగ్గిపోతుంది. సాధారణంగా 24 గంటల నుండి 72 గంటల వరకు కూడా పట్టవచ్చును.

మైగ్రేన్ తలనొప్పి నాలుగు దశలతో సాగుతుంది:

ప్రొడ్రొమ్ ఫేస్: ఇది నొప్పికి ముందు 2 గంటల నుండి 2 రోజుల ముందు జరుగు ప్రక్రియ సమూహం. ఈ దశలో చిరాకు, మానసిక ఆందోళన, డిప్రెషన్, ఆలోచనల్లో మార్పులు రావడం, వాసన, వెళుతురు పడకపోవడం, మెడనొప్పి ఉంటాయి.

ఆరపేస్: ఈ దశ నొప్పి మొదలయ్యే కొద్ది నిమిషాల ముందు ఉంటుంది. ద ృష్టిలో చూపు కాస్త మందగించినట్లవడం, చూపులో జిగ్జాగ్ లైన్స్ రావడం, తలలో సూదులతో కుచ్చినట్లు కావడం, మాటలు తడబడటం, కాళ్లలో నీరసం ఉంటుంది.

నొప్పి దశ: ఈ నొప్పి దశ 2 గంటల నుండి 3 రోజుల వరకు ఉండే అవకాశం ఉంటుంది. ఈ దశలో వాంతులు అవుతాయి. చాలా వరకు ఒకవైపే నొప్పి ఉంటుంది. కాంతికి, ధ్వనికి వారు చాలా సెన్సిటివ్గా ఉంటుంది.

పోస్ట్ డ్రొమ్ పేస్: నొప్పి తగ్గిన తరువాత, కొద్ది రోజుల వరకు తల భారంగా ఉండటం, నీరసంగా ఉండటం, శ్రద్ధ లేకుండా ఉండటం జరుగుతుంది.

వ్యాధి నిర్ధారణ

రక్త పరీక్షలు – సిబిపి, ఈసఆర్, రక్తపోటును గమనించడం, ఇసిజీ పరీక్ష, సిటి స్కాన్ (మెదడు), ఎంఆర్ఐ మెదడు పరీక్షలు ఉపకరిస్తాయి.

హెూమియో వైద్యం

మైగ్రేన్ తలనొప్పికి హెూమియోలో మంచి మందులు కలవు. తలనొప్పి ఘాటైన వాసనలు పీల్చినప్పుడు వస్తే, బెల్లడోనా, లైకొపొడియం, ఇగ్నిషియా ఇవ్వాలి.

తరచూ తలనొప్పి అధికంగా వస్తే – నేట్రంమూర్, సాంగ్యునేరియా, చైనా, సెపియా ఇవ్వాలి.

గర్భవతుల్లో తలనొప్పి వస్తే బెల్లడోనా, నక్స్వామికా, సెపియా ఇవ్వాలి.

ఎక్కువగా చదవడం వల్ల వస్తే – కాల్కెరియా కార్బ్, నేట్రంమూర్, ట్యూబర్కులినమ్ ఇవ్వాలి.

ప్రయాణాల వల్ల తలనొప్పి వస్తే – ఇగ్నిషి యా, సెపియా, కాక్యులస్, కాలికార్బ్ ఇవ్వాలి.

స్కూల్కు వెళ్లే ఆడపిల్లల్లో వస్తే – కాల్కెరియా పాస్, నేట్రంమూర్, పల్సిటిల్లా ఇవ్వాలి. పైన తెలిపిన మందులు కేవలం అవగాహనకు మాత్రమే. మందులను నిష్ణాతులైన హెూమి యో డాక్టర్ పర్యవేక్షణలో మాత్రమే వాడాలి.

## చికున్గున్యా నొప్పులు బాధిస్తుంటే

ఈ మధ్య చికున్గున్యా వైరస్ మళ్లీ ఒకసారి జూలు దులిపింది. ఈ కారణంగా జ్వరపీడి తులవుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. జ్వరంతో పాటు విపరీతంగా ఒంటి నొప్పులు తలెత్తడం ఈ వైరసనుంచి ఎదురయ్యే ఒక దుష్పరిణామం. అయితే, చికున్ గున్యా వ్యాధికి ఇప్పటివరకూ చికిత్స అంటూ ఏదీ లేదు. ఈ వ్యాధితో ప్రాణాపాయం ఏమీ ఉండదు గానీ, కీళ్ల నొప్పులు మాత్రం దీర్ఘకాలికంగా వేధిస్తాయి. ఈ వైరస్ చే తివేళ్లు, కాలివేళ్ల మీదే ఎక్కువగా ప్రభావం చూపుతుంది. దీనివల్ల నొప్పులతో పాటు కీళ్లల్లో వాపులు కూడా ఏర్పడతాయి. విషాదమేమంటే ఈ వ్యాధి వల్ల వచ్చే కీళ్ల నొప్పులు కొందరిలో నెలల పర్యంతం మరికొందరిలో ఏళ్ల పర్యంతం కొనసాగుతూనే ఉంటాయి. ఫోర్టిస్ లోని జాయింట్స్ అండ్ పెయిన్స్ ఇనస్టిట్యూట్ కు డైరెక్టర్గా ఉన్న డాక్టక్ రమాకాంత అగర్వాల్ ఈ విషయమై మాట్లాడుతూ " శరీరంలో నీటి శాతం తగ్గిపోయినప్పుడు చికున్ గున్యా నొప్పులు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. అందువల్ల ఈ వ్యాధి పీడితులు రోజుకు 2. 5 నుంచి 4 లీటర్లకు తగ్గకుండా నీళ్లు తాగాలి" అన్నారు. దీనికి తోడు శరీరంలో విటమిన్ – డి లోపిస్తే, ఎముకలు దెబ్బ తింటాయన్న విషయం అందరికీ తెలిసిందే. అందువల్ల మీలో డి–విటమిన్ లోపాలు ఉన్నట్లు తేలితే, ఆ లోపాల్ని సవరించేందుకు అవసరమైన జాగ్రత్తలన్నీ వెంటనే తీసుకోవాలని కూడా ఆయన వివరించారు. చికున్గున్యా బారిన పడిన వాళ్లల్లో ఎక్కువ మంది ఈ వ్యాధి వల్ల కలిగే అసౌకర్యంతో పాటు పూర్తిగా కదల్లేని పరిస్థితి ఏర్పడుతుందనే ఆందోళన పడుతుంటారు. అయితే వీరంతా స్ట్రెచ్ వ్యాయామాలు, ప్రా?థమికమైన కొన్ని యోగాసనాలు వేస్తే కండరాల పెళుసుదనం పోయి నొప్పుల నుంచి మంచి ఉపశమనం కలిగే అవకాశం ఉంది. రోజుకు 20 నిమిషాల పాటు వాకింగ్ చేయడం వల్ల కూడా వీరికి ఎంతో ప్రయోజనం ఉంటుంది. కొంత మంది డాక్టర్లు పారాసిటమాల్, క్రోసిన్ మాత్రలు వేసుకొమ్మని చెబుతారు గానీ, మరితతకొంత మంది డాక్టర్లు ఆ మాత్రల వల్ల కలిగే లాభం కన్నా నష్టమే ఎక్కువని స్పష్టం చేస్తున్నారు. ఒకవేళ అప్పటికే కిడ్నీ సమస్యలు ఉన్నవారు ఈ మాత్రలు వేసుకుంటే వారి కిడ్నీల పనితనం బాగా కుంటుపడే ప్రమాదం ఉందని కూడా వారు చెబుతున్నారు. అందువల్ల వైద్య చికిత్సలు తీసుకోవాలనుకుంటే ఒక ఫిజిషియన్ను సంప్రదించడం తప్పనిసరి అని వారు చెబుతున్నారు.



## మైక్రోస్కోప్తో అత్యాధునిక వైద్య పరీక్షలు



తేలికపాటి రక్తపరీక్ష నుంచి కేన్సర్ నిర్ధారణ దాకా అత్యంత ఖరీదైన పరీక్షలనూ అతి తక్కువ ఖర్చుతో నిర్వహించే కొత్త మైక్రోస్కోప్ను శాస్త్రవేత్తలు అభివ ృద్ధి చేశారు. ఈ ఆవిష్కరణే చిత్రమనుకుంటే దీని వెనకున్న నేపథ్యం అంతకంటే విచిత్రం. లండన్లోని బ్రూనెల్ యూనివర్సిటీలో పీహెచ్డీ చేస్తున్న ఆడమ్ లించ్ ఈ అత్యాధునిక మైక్రోస్కోపును కనుగొన్నాడు. పరిశోధనలో భాగంగా... వీర్యకణాల కదలికలను గమనించేందుకు ఆడమ్కు ఓ మైక్రోస్కోప్ అవసరమయ్యింది. దీంతో ఎక్కువ సమయం వృథా కాకుండా, వీలైనంత తక్కువ ఖర్చుతో ఓ మైక్రోస్కోపును ఆన్లైన్లో ఆర్డర్ చేసి తెప్పించుకున్నాడు. బృంద పరిశోధన కావడంతో ఆ ఒక్క మైక్రోస్కోప్ వారికి సరిపోలేదు. దీంతో మరికొంత మొత్తాన్ని వెచ్చించి మరో మైక్రోస్కోప్ను కొనుగోలు చేయడం కన్నా సొంతంగా తయారు చేసుకోవడమే మేలని భావించి ఈ అత్యాధునిక మైక్రోస్కోప్ను అభివృద్ధి చేశాడు. ప్రస్తుతం ఎంతో ఖరీదైన వైద్య పరీక్షనైనా ఈ మైక్రోస్కోప్తో అతి తక్కువ మొత్తంతోనే పూర్తిచేయవచ్చని చెప్పడమే కాదు.. ఆడమ్ చేసి చూపిస్తున్నాడు కూడా!

## మందుల సామర్థ్యానికో టెస్ట్!



వ్యాధి నివారణ కోసం తయారు చేసిన మందు సమర్థవంతంగా పనిచేస్తుందా? లేదా? అనే విషయం ఎలా తెలుస్తుంది? దీని కోసం మాంచెస్టర్ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు ఒక కొత్త టెస్ట్ను రూపొందించారు.ఇది మందుల తయారీలో కొత్త విప్లవానికి దారి తీస్తుందని భావిస్తున్నారు. ప్రతి ఏడాది ప్రపంచవ్యాప్తంగా కొన్ని వందల కొత్త మందులు తయారవుతూ ఉంటాయి. వీటిలో కొన్నింటిని మందుల తయారీదారులు క్లీనికల్ ట్రైల్స్ తర్వాత మార్కెట్లోకి విడుదల చేస్తూ ఉంటారు. అయితే ఈ మందుల్లో కొన్నింటికి ఆదరణ లభించదు. దీనిని వాడిన రోగులకు రిలీఫ్ కూడా రాదు. ఇలాంటి మందుల వల్ల ప్రతి ఏడాది కంపెనీలు కొన్ని వేల కోట్ల రూపాయలు నష్టపోతూ ఉంటాయి. కంపెనీలు ఈ విధంగా నష్టపోకుండా– ఒక మందు సరిగ్గా పనిచేస్తుందా? లేదా? అనే విషయాన్ని తెలుసుకోవటానికి మాంచెస్టర్ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు రూల్ ఆఫ్ 5 అనే ఒక కొత్త వి?ధానాన్ని కనిపెట్టారు. దీనిలో మొత్తం ఐదు పరీక్షలు ఉంటాయి. వీటిలో నెగ్గితేనే ఈ మందులను మార్కెట్లోకి విడుదల చేస్తారు.

## మలబద్ధకం రాకుండా...

మలబద్ధకం... ఇతర ఎన్నో వ్యాధులకు కారణమయ్యే సమస్య. నిజానికి మలబద్ధకం దరిచేరకుండా ఉండాలంటే చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే చాలు. మిమ్మల్ని మలబద్ధకం వేధిస్తుంటే కనుక ఇలా చేసి చూడండి.మలబద్ధకం దరిచేరకుండా ఉండాలంటే ప్రతిరోజు ఆహారంలో ఫైబర్ ఉండేలా చూసుకోవాలి. శరీరం డీహైడ్రేట్ అయినపుడు మోషన్ ఫ్రీగా జరగదు. నొప్పి ఉంటుంది. పేగులలో కదలికలు తగ్గిపోతాయి. ఈ సమస్య రాకుండా ఉండాలంటే రోజూ 3 నుంచి 4 లీటర్ల నీళ్లు తాగాలి. 300 నుంచి 400గ్రాముల కూరగాయలు తీసుకోవాలి. బీన్స్, బ్రొక్కోలి, క్యాబేజీ, క్యారెట్, పాలకూర వంటివి తీసుకోవచ్చు. బ్రౌన్ రైస్, బార్లీ, హెూల్గ్రేన్ బ్రెడ్ తీసుకుంటే తగినంత ఫైబర్ లభిస్తుంది. పాప్కార్న్లో క్యాలరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఫ్రూట్స్ విషయానికొస్తే పైనాపిల్, పియర్స్, బొప్పాయి, బెర్రీ, ఆపిల్స్ తినొచ్చు. ఫ్రూట్స్ను పొట్టుతో పాటు తినేవి ఎంపిక చేసుకుంటే మరీ మంచిది. డ్రై ఫ్రూట్స్ డైజెస్టివ్ సిస్టమ్కు మేలుచేస్తాయి. అప్రికాట్, డేట్స్ మలబద్ధకంను తగ్గించడానికి బాగా ఉపకరిస్తాయి. ఫ్లాక్స్ సీడ్స్(అవిసలు) పాలతోకానీ, ఇతర ధాన్యాలతో కలిపి గానీ తీసుకోవచ్చు. ఇందులో విటమిన్లు, మినరల్స్ లభిస్తాయి. ఆహారం విషయంలో ఈ జాగ్రత్తలు తీసుకుంటే మలబద్ధకం సమస్య దరిచేరకుండా ఉంటుంది.

## గోళ్ల రక్షణకు సులభ మార్గాలు



గోళ్లపై మచ్చలు, గుంటలు, పగుళ్లు, గోరు చుట్టూ చీము పుట్టడం.. లాంటివి గోళ్లకు సంబంధించిన వ్యాధులు. సహజంగా సొరియాసిస్, ఎగ్జిమ మొదలైన చర్మ వ్యాధులతో పాటు ఫంగస్ ఇన్ఫెక్షన్ల వల్ల అందమైన గోళ్లు పాడవుతుంటాయి. చిన్నదే కదా అని అశ్రద్ధ చేయటం వల్ల గోళ్ల సమస్య అధికమవుతుంది. ముఖ్యంగా అతి శుభ్రత కోసం ఎక్కువ సమయం డిటర్జెంట్ సబ్బులతో బట్టలు ఉతకడం, నీటిలో ఎక్కువగా గోళ్లు నానడం, కడిగిన గిన్నెలనే పదే పదే కడగటం చేసే స్త్రీలలో గోళ్ల సమస్యలు ఎక్కువ.

సులభ చికిత్సలు

మెత్తగా రుబ్బిన గోరింటాకు ముద్దలో కొద్దిగా పసుపు, నిమ్మరసం కలిపి పేస్టులా చేసుకొని గోళ్లకు రాత్రి పూట పట్టించాలి. గోరింటాకు రాలిపోకుండా పలచని తెల్లగుడ్డను చుట్టి పడుకుని ఉదయాన్నే కడిగేయాలి. దీని వల్ల ఫంగస్ ఏర్పడిన పిప్పి గోళ్లు, పగుళ్లు, ముడతలు, మచ్చలు మొదలైన సమస్యలు తగ్గిపోతాయి.

పై పొరను తీసిన బంగాళదుంపను మెత్తగా నూరాలి. ఆ మిశ్రమానికి కొద్దిగా పసుపు కలిపి రాత్రి గోళ్లకు పట్టించి ఉదయాన్నే కడగాలి. ఇలా చేస్తే ఫంగస్ వల్ల ఏర్పడిన నలుపుదనం పోయి గోళ్లు కాంతివంతంగా తయారవుతాయి.

కొద్దిగా పసుపు తీసుకుని నీటితో గాని, నిమ్మరసంలో గాని కలిపి ముద్దగా చేసి వ్యాధి సోకిన భాగాల్లో గోళ్లకు పట్టించి రాలిపోకుండా తెల్లని పలుచని గుడ్డను కట్టి రాత్రి పడుకుని ఉదయాన్నే కడిగేయాలి. ఇలా చేస్తుంటే గోళ్ల సమస్యలు త్వరగా తగ్గిపోతాయి.

రాత్రి పడుకునే ముందు పలుచని తెల్లగుడ్డను నిమ్మరసంలో కొద్దిసేపు తడిపి వ్యాధి సోకిన గోళ్లకు చుట్టాలి. ఇలా చేస్తుంటే గోళ్ల సమస్యలు రావు. దీంతో పాటు గోళ్లపై ఉండే సహజమైన రంగు పోకుండా ఉంటుంది.

పల్చటి తెల్ల గుడ్డను ఉల్లిపాయ రసంలో బాగా తడిపి వ్యాధి ఉండే గోళ్లకు చుట్టాలి. దీని వల్ల చక్కని ఫలితం కలుగుతుంది.

కూరల్లో వాడుకునే దోసకాయ ముక్కల్ని తరచుగా తింటుంటే పిప్పి గోళ్లు, గోళ్ల పగుళ్లు, మచ్చలు తగ్గిపోతాయి.

## మీ ఛాతీలో నీరుందా?

మన దేశంలో సాధారణంగా కనిపించే అనారోగ్య సమస్యల్లో హైడ్రోథొరాక్స్ కూడా ఒకటి. హైడ్రోథొరాక్స్ అంటే ఛాతి లోపల నీరు చేరడం. ఈ అనారోగ్యం కారణంగా దైనందిన జీవన విధానంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతాయి. ఇది ఊపిరితిత్తులు, ఛాతికి సంబంధించిన వ్యాధి కాబట్టి, దీన్ని నిర్లక్ష్యం చేస్తే పరిణామాలు కూడా తీవ్రంగానే ఉంటాయి. అందువల్ల ఈ వ్యాధి ఏంటి? దీని లక్షణాలు ఏంటి? దానికి పరిష్కారాలు ఏమిటన్నది తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఢిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో హాస్పిటల్స్కు చెందిన డాక్టర్ కె.కె. పాండే సూచిస్తున్నారు.ఊపిరితిత్తుల చుట్టూ నీరు పేరుకుపోయి ఛాతిలో నీరు నిల్వ ఉండటాన్ని వైద్య పరిభాషలో 'ప్ల్యూరల్ ఎఫ్యూజన్' అంటారు. సాధారణంగా ఊపిరితిత్తులు నీటి ఊటతో కప్పి ఉంటాయి. కొన్నిసార్లు ఉదరం, ఛాతీ గోడల మధ్య ఉన్న రంధ్రాల ద్వారా నీరు చేరుతుంది. ఊపిరితిత్తులు, ఛాతీ గోడలకు మధ్య ఉన్న ఖాళీ ప్రదేశం(ప్ల్యూరల్ స్పేస్)లోకి నిరంతరం నీరు చేరడం వలన ఊపిరితిత్తుల బాహ్య పొర ద్వారా ఛాతీ లోపలి గోడ వరకూ చేరగలుగుతుంది. ఫలితంగా ప్ల్యూరల్ స్పేస్లో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతుంది. ఊపిరితిత్తుల్లోని ఔటర్లేయర్ (ఔటర్లేయర్ నీటిని పంపిస్తుంటే, చెస్ట్ఇన్నర్ లేయర్ దాన్ని బయటకు పంపిస్తుంది) ద్వారా పంపించే నీటికి ఇరవై రెట్లు ఎక్కువ నిల్వ చేయగల సామర్థ్యం మాత్రమే చెస్ట్ ఇన్నర్ లేయర్కు ఉంటుంది. అది దాటితే మిగిలిన నీరంతా ఊపిరితిత్తులపైన పేరుకుని ఛాతిలో నిల్వ ఉంటుంది. ఊపిరితిత్తుల వ్యాధి ఉన్నవారిలో ఆ నీటి ఉత్పత్తి వేగం మరింత ఎక్కువగా ఉంటుంది. ఫలితంగా ఊపిరితిత్తులు, చెస్ట్ ఇన్నర్ లేయర్ను నీరు పూర్తిగా ఆక్రమించేస్తుంది. ఈ పరిస్థితినే ప్ల్యూరల్ ఎఫ్యూజన్ అంటారు. అంటే ఛాతీలోకి నీరు చేరడం అని అర్థం.

ఎందుకు చేరుతుంది?

ఈ సమస్యకు సాధారణ కారణాలు మూడు ఉన్నాయి. వాటిలో ఒకటి ఊపిరితిత్తుల మీద విపరీతమైన రియాక్షన్ చూపించే ట్యూబర్క్యులర్ (టీబీ) ఇన్ఫెక్షన్. దాని ఫలితంగా ఊపిరితిత్తుల పై భాగంలో పసుపు రంగులో ఉండే ద్రవం వేగంగా వ ృద్ధి చెందుతుంది. ఆ వేగానికి తగినట్టు 'ఇన్నర్ వాల్ ఆఫ్ ద చెస్ట్' లోపలి గోడ ఆ నీటిని గానీ, ఫ్లూయిడ్స్ను గానీ తొలగించే సామర్థ్యంతో పనిచేయదు. అయితే ఈ ఊట, తొలగింపు చర్యల్లోని అసమానతల వలన పసుపురంగులో ఉండే నీరు లేదా ఫ్లూయిడ్ పేరుకుపోతుంది. దాంతో ఊపిరితిత్తులు ఇన్ఫెక్షన్కు గురువుతాయి. తద్వారా ఛాతీలోకి చేరే ద్రవం కూడా ఇన్ఫెక్ట్ అయిపోతుంది. ఇక రెండో కారణం న్యుమోనియా. న్యుమోనియా కారణంగా ఊపిరితిత్తుల్లోని నీరు చీముగా మారుతుంది. అది కూడా వేగంగా! చీము పేరుకుపోయిందంటే దాని పరిణామాలూ సీరియస్గానే ఉంటాయి. మూడో కారణం ఊపిరితిత్తుల క్యాన్సర్. మన దేశంలో ఈ కారణంగానే ఎక్కువగా హైడ్రోథొరాక్స్కు గురవుతున్నారు. బ్రెస్ట్ క్యాన్సర్, లింఫ్ నోడ్ క్యాన్సర్లు కూడా ఈ సమస్యలకు కారణాలవుతున్నాయి.

ఎలా గుర్తించాలి?

జ్వరంగా ఉంటూ, సాయంత్రం వేళల్లో తీవ్రస్థాయిలో కనబడటం

శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉండటం, ఛాతీలో నొప్పి

బరువులో విశేషమైన మార్పు

దగ్గుతున్నప్పుడు కఫం బయటకు రావడం

ఛాతి కదిలినప్పుడు శబ్దాలు రావడం

ఛాతీకి రెండు వైపు భారంగా ఉన్నట్టు అనిపించడం

పై లక్షణాలు గనక కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం అవసరం. హైడ్రోథొరాక్స్ను నిర్లక్ష్యం చేస్తే ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. దీని వల్ల ఊపిరితిత్తుల విధులకు తీవ్రమైన అంతరాయం కలగడమే కాకుండా, అవి నాశనం అయ్యే ప్రమాదం కూడా ఉంది. నిర్లక్ష్యం వల్ల జరిగే మరో అనర్థం ఛాతీలోకి చేరిన నీరంతా చీముగా మారటం. అదే జరిగితే ప్రమాదకరమైన పరిస్థితి ఎదురవుతుంది. ఎందుకంటే కొన్ని కేసుల్లో గాలిగొట్టాల్లో కూడా ఈ చీము బయటపడింది. అది ప్రాణాలకే ప్రమాదం. ఇలాంటి భయంకరమైన పరిస్థితులు తలెత్తకుండా ఉండాలంటే వెంటనే థొరాసిస్ లేదా చెస్ట్ సర్జన్ను సంప్రదిస్తే మంచిది.

పరీక్షలు

హైడ్రోథొరాక్స్ లక్షణాలు కనిపిస్తే నిర్ధారించు కునేందుకు తగిన సమయంలో పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరం. మొదట ఛాతి ఎక్స్రే తీయించుకోవాలి. ఆ తరువాత ఫిజిషియన్ను కలిస్తే ఎక్స్రే రిపోర్టు ద్వారా ఛాతీలో నీరు చేరిందా లేదా అనే విషయాన్ని నిర్ధారించగలడు. ఒకవేళ నీరు ఉన్నట్టుగా తేలితే వెంటనే అల్ట్రాస్రౌండ్ పరీక్ష చేయించుకోవాల్సి ఉంటుంది. 300–400 మి.లీ నీరు ఉన్నట్టయితే థొరాసిస్ లేదా చెస్ట్ సర్జన్ను సంప్రదించాల్సి ఉంటుంది.

చికిత్సలో భాగంగా నీటిని తొలగించడానికి సిరంజీలను వాడతారు. అంటే



ఛాతీలో నిల్వ ఉన్న నీటిని సిరంజీల ద్వారానే తీసేస్తారు. కొన్నిసార్లు చెస్ట్ట్యూబ్ సహాయంతో కూడా నీటిని తొలగిస్తారు. అయితే సిరంజీ ద్వారా నీటిని తొలిగించే పద్ధతిని పాటించాలనుకుంటే ముందుగా అల్ట్రాస్రౌండ్ లేదా సి.టి నిబంధనలను పాటించాలి. లేకపోతే కొన్నిసార్లు నీరు తీస్తున్న సమయంలో రక్తస్రావం అయ్యే ప్రమాదమూ ఉంది. అయితే నీటిని తీసేయడానికి సర్జన్ చెప్పిన పద్ధతినే అనుసరిస్తే మంచిది. కొన్ని కేసుల్లో నీటిని తీసేస్తున్న కొద్దీ మళ్లీ చేరుతుంటుంది. ఇలాంటి సందర్భాల్లో ఎప్పుడూ ఒకే పద్ధతిని అనుసరించ కుండా సర్జన్ సలహా మేరకు చికిత్స తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.



## స్టార్ హీరోల్ని వెంబడిస్తున్న కుర్రబ్యూటీ?



అక్కినేని నాయికగా పరిచయమైనా ఆరంగేట్రం సరైన ఫలితం దక్కక తీవ్ర నిరాశకు గురైన బ్యూటీ నిధి అగర్వాల్. వరుస ఫ్లాపులతో డీలాపడిన ఈ అమ్మడు అటుపై రామ్ ఇస్మార్ట్ శంకర్ చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకోగలిగింది. అదే హుషారులో కెరీర్ స్పీడ్ పెంచేస్తుందని భావించినా ఎందుకనో టాలీవుడ్ లో మాత్రం నిధి ఢీలా పడింది. దీంతో తమిళ పరిశ్రమవైపు ఫోకస్ మళ్లించింది. అక్కడ జయం రవి- శింబు లాంటి స్టార్ల సినిమాల్లో నటిస్తోంది. అదంతా సరే కానీ నిధి అగర్వాల్ ఈ లాక్‌డౌన్ సమయాన్ని ఎలా సద్విని యోగం చేసింది? అంటే.. వరుసగా స్టార్ హీరోలను సామాజిక మాధ్యమాల్లో కాకా పడుతూ రెగ్యులర్ గా ఇన్ స్టాలో పోస్టింగులు పెడుతూ టైమ్ స్పెండ్ చేసింది. శింబు సరసన ఈశ్వరన్.. జయం రవి సరసన భూమి చిత్రాల్లో నటిస్తున్నా ఈ భామకు ఎందుకనో తంబీలు అంత ప్రాముఖ్యతనివ్వ లేదు. పోస్టర్లలోనూ నిధి హవా అస్సలు కనిపించనే లేదు. దీంతో సదరు బ్యూటీ ఏకంగా స్టార్ హీరోల్ని కాకా పట్టే పనిలో పడింది. శింబు.. పవన్ కల్యాణ్ లాంటి స్టార్లకు విషెస్ తెలిపింది. ఇక విజయ్ మాస్టర్ సినిమాపై అన్‌లిమిటెడ్‌గా ప్రేమాభిమానం చూపించింది. వాటే ఎనర్జీ మాస్టర్.. గొప్ప ఎంటర్ టైన్ మెంట్ అంటూ దళపతి విజయ్ పైనా పొగడ్తలు కురిపిం చింది. మొత్తా నికి నిధి వేట చూస్తుం టే అగ్ర హీరోల సర సన నటించాలన్న తపన కసితో రగిలి పో తోందని అర్థమ వుతోంది. కానీ ఆ ఒక్క ఛాన్స్ అంత తేలిగ్గా వస్తుందా? అన్నది చెప్పలేం.

## మిస్టేక్‌ని సరిదిద్దుకున్న మహేష్ సతీమణి..!



సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన 'ఒక్కడు' సినిమా అప్పటికి ఇండస్ట్రీ రికార్డ్స్ బ్రేక్ చేసింది. ఈ సినిమా విడుదలై 18 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోషల్ మీడియాలో మహేష్ అభిమానులు పెద్ద ఎత్తున పోస్టులు పెడుతూ హంగామా చేశారు. ఈ సందర్భంగా మహేష్ సతీమణి నమ్రత శిరోద్కర్ ఇన్స్టాగ్రామ్ లో చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. మహేష్ నిని వవా ల్లో ఒక్కడు క్లాసిక్ అని.. తన ఆల్ టైమ్ ఫేవరెట్ నమృత పేర్కొన్నారు. అయితే ఇందులో 'ఒక్కడు' సినిమాకి పని చేసిన అందరి పేర్లనూ తన పోస్ట్ లో ప్రస్తావించిన నమ్రత.. ప్రొడ్యూసర్ ఎమ్.ఎస్ రాజు పేరును మర్చిపోయింది. దీంతో నిర్మాత ఎమ్.ఎస్ రాజు హర్ట్ అయినట్లు తెలుస్తోంది. ఎమ్మెస్ రాజు ట్విటర్ ద్వారా తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. "పొరపాట్లు జరుగుతుంటాయి బాబు.. ఒక్కడు గురించి మాట్లాడుతూ నమ్రత గారు నా పేరును మర్చిపోయారు. అయితే ఆమెకు ఫేవరెట్ క్లాసిక్ అయినందుకు చాలా సంతోషపడుతున్నాను. గుడ్ లక్" అని ట్వీట్ చేశారు. దీనికి మహేష్ బాబు ని కూడా ట్యాగ్ చేశారు. ఈ ట్వీట్ వైరల్ అవడంతో నమత్ర జరిగిన పొరపాటును గ్రహించి తన ఇన్స్టాగ్రామ్ పోస్ట్ లో ఎమ్.ఎస్ రాజు పేరును చేర్చింది. ఇకపోతే ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలు తీసిన ఎమ్మెస్ రాజు.. 'డర్టీ హరి' సినిమాతో డైరెక్టర్ గా రీ ఎంట్రీ ఇచ్చాడు. సరైన స్క్రిప్ట్ కుదిరితే 'ఒక్కడు' చిత్రానికి సీక్వెల్ చేస్తానని ఇటీవల ఎమ్మెస్ రాజు తెలిపారు.

## అఖిల్ ఎలా ఉన్నాడని నన్నెందుకు అడుగుతున్నారు?



తెలుగు బిగ్ బాస్ సీజన్ 4 లో మోనాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హీరోయిన్ గా తెలుగులో పలు సినిమాల్లో నటించినా రాని క్రేజ్ బిగ్ బాస్ వల్ల మోనాల్ కు వచ్చింది. మళ్లీ కనిపించదేమో అనుకున్న మోనాల్ ప్రస్తుతం టాలీవుడ్ లో మరియు బుల్లి తెరపై బిజీ అయ్యింది. అంతా కూడా బిగ్ బాస్ వల్లే అనడంలో సందేహం లేదు. అది కూడా అఖిల్ తో ఈమె కెమిస్ట్రీ వల్లే ఈ స్థాయి గుర్తింపు వచ్చిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇక బిగ్ బాస్ 4 పూర్తి అయినప్పటి నుండి కూడా బిజీ బిజీగా హైదరాబాద్ లో గడిపిన మోనాల్ ఇటీవలే గుజరాత్ కు వెళ్లింది. అక్కడ నుండి ఇటీవలే మోనాల్ హైదరాబాద్ కు వచ్చింది. మోనాల్ ను హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో చూసిన జనాలు పలకరిం చేందుకు పోటీ పడ్డారు. ఆ సమయంలో కొందరు అఖిల్ ఎలా ఉన్నాడు అంటూ మోనాల్ ను ప్రశ్నించారట. అఖిల్ అంటూ గట్టిగా మొత్తుకుంటూ ఆమెను ఆట పట్టించేందుకు ప్రయత్నించారట. దాంతో ఆమె కాస్త ఇబ్బందికి గురి అయినట్లుగా అనిపించింది. మోనాల్ ఆ విషయమై స్పందిస్తూ అఖిల్ ఎలా ఉన్నాడు అన్న సంగతి నన్ను ఎందుకు అడుగు తూ ఉన్నారు. అతడు వాళ్ల ఇంట్లో సంతోషంగా ఉండి ఉం టాడు. అఖిల్ విషయం నన్ను అడగడం.. అతడి పేరుతో నన్ను పిలవడం కాస్త ఇబ్బందిగా అనిపిస్తుంది అంటూ మోనా ల్ చెప్పుకొచ్చింది. అఖిల్ తో ఉన్న సన్నిహిత్యం మరియు ఇతర పరిచయం వల్లే మిమ్ములను అలా జనాలు పిలుస్తు న్నారు. ఆ మాత్రం మీరు అర్థం చేసుకోలేరా మోనాల్ జీ అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## రియల్ హీరోస్‌కు మహేష్.. తారక్ సెల్యూట్



దేశం కోసం అహర్నిశలు కష్టపడుతూ కన్నవారికి కట్టుకున్న వారికి దూరంగా ఉంటూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉండే ఇండియన్ ఆర్మీ కి టాలీవుడ్ స్టార్స్ ఎన్టీఆర్, మహేష్ బాబులు సెల్యూట్ చేశారు. ఇండియన్ ఆర్మీ డే సందర్భంగా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున జవాన్ లకు గౌరవ వందనంను నెటిజన్స్ చేశారు. సెల్యూట్ చేయడంతో పాటు వారు పడే కష్టాలను వారు చేస్తున్న దేశ సేవను గురించి మాట్లాడుకోవడం జరిగింది. ఆర్మీ డే సందర్భంగా పలువురు స్టార్స్ కూడా స్పందించి వారి గొప్పతనంను ప్రశంసించారు. ఆర్మీ డే సందర్భంగా ఎన్టీఆర్ ఒక వీడియో మెసేజ్ ను షేర్ చేశారు. అందులో ఎన్టీఆర్.. తిండి దొరికిన దొరకక పోయిన కంటి నిండా నిద్ర ఉన్న లేకపోయినా ప్రేమించిన కుటుంబాల దగ్గరకు వెళ్తారో లేదో అనే స్థితిలో 365 రోజులు మనం సుఖంగా ఉండటం కోసం వాళ్ళ కుటుంబాలని వదిలేసి పహారా కాస్తున్నారు మన సైనికులు. అందుకే ఒక్కసారి మన అందరం కలిసి వాళ్ళకి సెల్యూట్ చేద్దాం అన్నారు. ఇక మహేష్ బాబు ట్విట్టర్ లో యూనిఫార్మ్‌లో ఉన్న మన హీరోలు ఎప్పుడు కూడా నిస్వార్థ సేవ చేస్తూ ఉన్నారు. వారి త్యాగానికి ఎప్పుడు కృతజ్ఞతలు చెప్పాల్సిందే అంటూ ట్వీట్ చేశారు.

## మాస్టర్‌ను మించి ఉప్పెనలో..!

తమిళ స్టార్ నటుడు విజయ్ సేతుపతి తాజాగా 'మాస్టర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సూపర్ స్టార్ విజయ్ నటించిన ఆ సినిమాలో విజయ్ సేతుపతి నటన పీక్స్ లో ఉందనే టాక్ వస్తుంది. అత్యంత క్రూరమైన విలన్ పాత్రలో విజయ్ సేతుపతి అద్భుతంగా నటించాడు. సినిమా ఫ్లాప్ అయినా కూడా విజయ్ సేతుపతి నటనకు మంచి మార్కులు పడుతున్నాయి. సినిమా చూడొచ్చు అంటే అది ఖచ్చితంగా విజయ్ సేతుపతి కోసం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇక విజయ్ సేతుపతి మరింత క్రూరంగా 'ఉప్పెన' సినిమాలో కనిపిస్తాడని అంటున్నారు. తన కూతురును ప్రేమించిన జాలరి కుర్రాడి పట్ల విజయ్ సేతుపతి వ్యవహరించే తీరు బాబోయ్ అనేట్లుగా ఉంటుందట. ఆ పాత్రకు విజయ్ సేతుపతి అద్భుతంగా సెట్ అయ్యాడని యూనిట్ సభ్యులు చెబుతున్నారు. ఉప్పెన సినిమాలో విజయ్ సేతుపతి ఎలా ఉండబోతున్నాడు అనే విషయమై ఇప్పటికే క్లారిటీ వచ్చింది. కాని టీజర్ లో మాత్రం ఆయన పాత్రను హైడ్ చేశారు. సినిమా ట్రైలర్ లో విజయ్ సేతుపతిని చూపించే అవకాశం ఉంది. అత్యంత క్రూరంగా విజయ్ సేతుపతి పాత్ర ఉంటుందని ఈ సినిమా సక్సెస్ అయితే మరింతగా టాలీవుడ్ లో విజయ్ సేతుపతి బిజీ అవుతాడు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.





**మాస్టర్ కీ TV**
**(అంబేడ్కర్ TV)**

జై భీం,

**మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?**
**మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?**
**పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?**
**మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో**
**టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?**

**అయితే రండి, కదలి రండీ**

**బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం**

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

**సంప్రదించండి**

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989